# టైమ్స్ ఆఫ్ వార్త


ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | బుధవారం, 21 - ఆగష్టు - 2024 | సంపుటి : 16 | సంచిక : 25 | పేజీలు 09 | వెల : 6/-


## విజృంభిస్తున్న విష జ్వరాలు...

- పడకేసిన చిన్న గూడూరు
- భయపెడుతున్న మలేరియా, డెంగ్యూ, వైరల్ ఫీవర్‌లు
- చిన్న పిల్లల నుంచి పెద్ద వారి వరకు మంచాన పడుతున్న వైనం
- రోజురోజుకూ పెరుగుతున్న వైరల్ ఫీవర్, దోమకాటు బాధితులు
- ఇప్పటివరకు గ్రామంలో క్లోరినేషన్ ఫాగింగ్ చేయని యంత్రాంగం
- ఇప్పటివరకు గ్రామంలో క్లోరినేషన్ ఫాగింగ్ చేయని యంత్రాంగం
- దోమల నివారణకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక కార్యాచరణ చేపట్టేనా..?









టైమ్స్ ఆఫ్ వార్త-మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

చిన్న గూడూరులో విష జ్వరాలు విజృంభిస్తున్నాయి. మలేరియా, డెంగ్యూ, వైరల్ జ్వరాలతో రోజురోజుకూ జిల్లా ప్రజలు హడలెత్తి పోతున్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులు వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామని చెబుతున్నప్పటికీ ప్రజలు శ్రద్ధ చూపకపోవడం వల్లనో లేదా క్షేత్రస్థాయి అధికారుల అలసత్వం వల్లనో దోమకాటు, వైరల్ ఫీవర్, విష జ్వరాలతో జిల్లా ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వర్షాలు పడుతున్నాయన్న సంబరం కంటే జ్వరాలు సోకుతున్నాయనే ఆందోళనే ప్రజల్లో ఎక్కువగా కనబడుతోంది. జలుబు, దగ్గు, తీవ్ర జ్వరాలతో ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల వద్ద జనం క్యూకడుతున్నారు. ప్రగతి కార్యక్రమాలు చేపట్టి చాలా చోట్ల నీటి నిల్వలు, దోమల ఆవాస కేంద్రాలు లేకుండా చేస్తున్నామని అధికారులు చెబుతున్నా క్షేత్రస్థాయిలో మాత్రం కనపడడం లేదని ప్రజలు పెదవి విరుస్తున్నారు. పట్టణాల్లోని పలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో పెద్దమొత్తంలో మలేరియా, డెంగ్యూ, వైరల్ ఫీవర్ భారిన పడి చికిత్స పొందుతున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు తీవ్ర జ్వరం, దగ్గు, జలుబు, తలనొప్పితో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రులకు క్యూ కడుతున్నారు. మరికొందరు తీవ్ర జ్వరం, కఫంతో ఊపిరి తీసుకోవడానికి ఇబ్బందులు పడడంతో జిల్లాలోని ఆయా ఆసుపత్రులలో ఇన్‌పేషంట్‌లుగా చేరి రోజుల తరబడి చికిత్సలు పొందుతున్నారు.

### విజృంభిస్తున్న వైరల్, దోమకాటు వ్యాధులు

ప్రజలు పరిసరాల ను పరిశుభ్రంగా ఉంచుకోకపోవడం, ఖాళీ స్థలాల యజమానులు తమ స్థలాల్లో పేరుకపోయిన చెత్తను, పిచ్చిమొక్కలు, నీటి నిల్వలపై దృష్టి సారించక పోవడంతో జిల్లాలో దోమకాటు ద్వారా వచ్చే వ్యాధులు ఎక్కువగా నమోదు అవుతున్నాయి. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక రోడ్డుపై నీరు నిల్వడంతో దోమలు వృద్ధి చెంది పగలు రాత్రి అనే తేడా లేకుండా కుడుతూ కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఈ జ్వరాలన్నింటిలోనూ ఎక్కువగా మలేరియా, డెంగ్యూ కేసులు ఉండడం అందులోనూ చిన్నారులే ఎక్కువగా ఈ వ్యాధి భారిన పడడంతో తల్లిదండ్రుల్లో భయానక పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఇక వైరల్ జ్వరాలు సైతం చిన్న, పెద్ద అని తేడా లేకుండా సోకుతుండడంతో ఇంట్లో ఉన్న నలుగురైదుగురు మంచాన పడి ఆసుపత్రులలో చేరి చికిత్సలు తీసుకొంటున్నారు.

### రోగులతో ఆసుపత్రులు కిటకిట

జిల్లాలో విష జ్వరాలతో బాధపడుతూ ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులకు ప్రజలు పరుగులు పెడుతుండడంతో ఆసుపత్రులు కిటకిటలాడుతున్నాయి. ఈ విషజ్వరాలు అత్యధికంగా చిన్న గూడూరు కి చెందిన వాడల్లో సోకుతున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాంతాల్లో ఎక్కువగా పేద మధ్య తరగతి ప్రజలే ఉండడంతో ఆర్థిక స్థోమత లేక వైద్యం కోసం స్థానికంగా ఉండే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు జిల్లా కేంద్ర ఆసుపత్రులకు తరలుతున్నారు. ఇప్పటికే ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇన్ పేషెంట్ల సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోంది. జిల్లా కేంద్ర ఆసుపత్రిలో రోగుల తాకిడి పెరిగిపోతుండడంతో బెడ్లను సర్దుబాటు చేయలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వైద్య సిబ్బంది పేర్కొనడం గమనార్హం. ప్రైవేట్ ఆసుపత్రులలో సైతం రోగుల సంఖ్య భారీగా పెరుగుతుందని ఆయా ఆసుపత్రుల వైద్యులు పేర్కొంటున్నారు. దోమల నివారణపై కార్యాచరణ ప్రకటించేనా? ప్రస్తుతం మండలంలో మలేరియా, డెంగ్యూ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. అధికారిక లెక్కల ప్రకారం కేసులు లేవని రికార్డులు చూపిస్తున్నప్పటికి అనధికారికంగా అనేక ఆసుపత్రులలో 600 కి పైగానే దోమకాటు బాధితులు చికిత్సలు పొందుతున్నారు. వీటిలో దోమల నివారణకు అంతంత మాత్రంగానే చర్యలు తీసుకుంటుండడంతో దోమల సంతతి పెరిగిపోయి దోమకాటు బాధితులు ఎక్కువవుతున్నారు. దోమల నివారణకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక కార్యాచరణ ప్రకటించాలని అప్పుడే చిన్న గూడూరు లో దోమకాటు బాధితుల సంఖ్య తగ్గుముఖం పట్టే అవకాశం ఉందనే వాదనలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి.

## 'టచ్ చేసి చూడు..'

- సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహం పెడితే తొలగిస్తామని కొందరు మాట్లాడుతున్నారు
- 'చేతనైనే ఆ విగ్రహాన్ని టచ్ చేయండి అంతు చూస్తాం'
- అధికారం పోయినా బిఆర్ఎస్ నాయకుల్లో అహంకారం తగ్గడం లేదు
- డిసెంబర్ 9వ తేదీలోపు సచివాలయం ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం పెడతాం
- రాజీవ్‌గాంధీ జయంతి ఉత్సవాల్లో బిఆర్ఎస్ నాయకులపై సిఎం రేవంత్ ఫైర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహం పెడితే తొలగిస్తామని కొందరు మాట్లాడుతున్నారు, 'చేతనైనే ఆ విగ్రహాన్ని టచ్ చేయండి.. అంతు చూస్తాం' అని సిఎం రేవంత్‌రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. అధికారం పోయినా బిఆర్ఎస్ నాయకుల్లో కొందరికి అహంకారం తగ్గడం లేదని ఆయన మండిపడ్డారు. రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని సోమాజీగూడలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి సిఎం రేవంత్ నివాళులర్పించారు. డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కలతో పాటు కాంగ్రెస్ నేతలు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి ఇంఛార్జ్ దీపాదాస్ మున్షీ, మాజీ పిసిసి అధ్యక్షుడు వి.హనుమంతరావు, ఎంపిలు అనిల్ కుమార్ యాదవ్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, శ్రీ గణేష్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, నగర మేయర్ విజయలక్ష్మి, ఇతర కాంగ్రెస్ నాయకులు రాజీవ్ గాంధీకి నివాళులు అర్పించారు. రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను వారు కొనియాడారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ మాట్లాడుతూ సచివాలయం ఎదుట కెసిఆర్ విగ్రహాన్ని పెట్టాలని చూస్తున్నారని ఆయన ఆరోపించారు. పదేళ్లు అధికారంలో ఉన్న మీరు తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఎందుకు పెట్టలేదని సిఎం రేవంత్ ప్రశ్నించారు. పదేళ్లలో ఏనాడూ విగ్రహం పెట్టాలన్న ఆలోచన రాని వాళ్లకు ఈరోజు దానిని ప్రశ్నించే నైతిక హక్కు లేదని ఆయన అన్నారు. డిసెంబర్ 9వ తేదీలోపు సచివాలయం ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం కూడా పెడతామని సిఎం రేవంత్ ప్రకటించారు. ఈ విగ్రహాన్ని సచివాలయం లోపలే పెడతామని ఆయన స్పష్టం చేశారు.

**రాజీవ్ విగ్రహాన్ని ముట్టుకోకముందే ఏమవుతుందో చూపిస్తాం**

మిగతా 8లో..

## మేఘా సంస్థను బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలి

- దోపిడీ కంపెనీ అని ముద్రేసి ఇప్పుడు ప్రేమెందుకు?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్
- పోలీస్ వ్యవస్థ అధ్వానంగా మారిందని మండిపాటు



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

సుంకిశాల ఘటనపై న్యాయ విచారణ జరిపించాలని, మేఘా ఇంజినీరింగ్ సంస్థను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలని ప్రధాన ప్రతిపక్షంగా డిమాండ్ చేస్తున్నట్టు మంగళవారం ఎక్స్‌వేదికగా కేటీఆర్ పేర్కొన్నారు. సుంకిశాల ఘటనకు కారణమైన మేఘా ఇంజినీరింగ్‌పై సీఎం రేవంత్‌రెడ్డి చర్యలు తీసుకోకుండా వారికి రూ.4,350 కోట్ల విలువైన కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను బహుమతిగా ఇవ్వబోతున్నారని తెలిపారు. ఈస్ట్ ఇండియా కంపెనీ అని, తెలంగాణ సంపదను దోపిడీ చేసే కంపెనీ అని నాడు ముద్రవేసిన కంపెనీ పట్ల ఈ దాతృత్వం, ప్రేమ ఎందుకని ప్రశ్నించారు.

### రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ అధ్వానం

పోలీసుల వేధింపులకు విసిగి వేసారిన నిజామాబాద్‌లోని ఓ స్వీట్ షాపు యజమాని తన షాపు ముందు 'పోలీసుల వేధింపుల కారణంగా షాపు మూసేస్తున్నా' అని భారీ బ్యానర్ కట్టాడని కేటీఆర్ తెలిపారు. ఓ వైపు నిజామాబాద్‌లో చిరు వ్యాపారులను వేధించే పనిలో పోలీసులు నిమగ్నమైతే మరోవైపు వరంగల్‌లో ఏకంగా ఓ ఏసీపీ మంత్రి కొండా సురేఖ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని హల్‌చల్ చేశారని గుర్తుచేశారు. కేక్‌కట్ చేయడమే కాకుండా పటాకులు పేల్చడంతో రోడ్డుపై ఉన్న నలుగురు అమాయకులు గాయపడ్డారని, వారిని ఎంజీఎంకు తరలించారని తెలిపారు. మహబూబాబాద్‌లో మూడు రోజుల క్రితం గూండాల వేధింపులకు 17 ఏండ్ల బాలిక ఆత్మహత్యాయత్నం చేసిందని, మూడు రోజులపాటు దవాఖానలో ప్రాణాలతో పోరాడిందని, తన సోదరులను మళ్లీ చూడలేనన్న బాధతో మరణానికి కొన్ని గంటల ముందు వారికి రాఖీ కట్టిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ హృదయ విదారక వీడియో ఇప్పుడు వైరల్‌గా మారిందని పేర్కొన్నారు. ఘటన జరిగి నాలుగు రోజులు గడిచినా పోలీసుల చర్యలు శూన్యమని కేటీఆర్ విమర్శించారు.

మిగతా 8లో..

## పిచ్చికుక్క స్వైర విహారం.. పదిమందికి పైగా దాడి



### జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ముందు కుటుంబీకుల ధర్నా..
### అధికారులు పట్టించుకోకపోవడంపట్ల తీవ్ర ఆగ్రహం..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

పట్టణంలో, గ్రామాలలో వీధి కుక్కలు ప్రజలను తీవ్ర భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. పట్టణం, గ్రామం అనే తేడా లేకుండా వీధి కుక్కలు గుంపులు, గుంపులుగా రోడ్లపై తిరుగుతూ చిన్న పిల్లలు, మహిళలు, వృద్ధులు, సైకిల్, ద్విచక్రవాహనదారులను వెంబడించి పరుగుపెట్టిస్తున్నాయి. వీధికుక్కల స్వైర విహారంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా రోడ్లపైకి గుంపుగుంపులుగా వచ్చి రోడ్లపై నుంచి వెళ్ళే వారిపై దాడులు చేస్తుండడంతో కుక్కలు కనబడితే చాలు ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ప్రతిరోజు బోధన్ నియోజకవర్గంలో ఎక్కడో ఒక చోట పిచ్చి కుక్కల బారిన పడి గాయపడిన సంఘటనలు జరుగుతూనే ఉన్నాయి. బోధన్ పట్టణంలో మంగళవారం ఒకే పిచ్చి కుక్క స్వైర విహారం చేస్తూ సుమారు 10 మందికి పైగా దాడి చేసింది. పట్టణంలోని కుమ్మరి గల్లీ, తట్టికోట్ కాలనీలో చిన్న పిల్లలు,పెద్దలలు అనే తేడాలేకుండా దాడిచేసుకుంటూ పరుగులు తీసింది. గాయలపాలైన వారిని చికిత్స నిమిత్తం కుటుంబీకులు జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వారి కుటుంబీకులు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట బైటాయించి ధర్నా నిర్వహించారు. పట్టణంలో కుక్కల బెడదను అరికట్టాలని డిమాండ్ చేశారు. అధికారులు పట్టించుకోకపోవడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ధర్నా నిర్వహిస్తున్న వారిని పట్టణ సీఐ వీరయ్య పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# భారీ వర్ష సూచన నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు..

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

గత కొన్ని రోజుల నుంచి జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తుండగా, రానున్న ఐదు రోజులు మరింత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచనలు చేసిన నేపథ్యంలో అధికారులు, సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదేశించారు. భారీ వర్షాల వల్ల ఎలాంటి పరిస్థితి ఉత్పన్నమైనా, సమర్ధవంతంగా ఎదుర్కొనేలా క్షేత్రస్థాయి సిబ్బందిని సమాయత్తం చేయాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతికుమారి మంగళవారం భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నూతన ఆర్.ఓ.ఆర్ ముసాయిదా బిల్లు-2024 పై వర్క్ షాప్ ఏర్పాటు, ధరణి, ఎల్.ఆర్.ఎస్ పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం అంశాలపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు.

### అధికారులకు కీలక సూచనలు చేసిన కలెక్టర్..

ఈ సందర్భంగా వీ.సీ అనంతరం కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులతో సమావేశమై కీలక సూచనలు చేశారు. జిల్లాలో వర్షాల వల్ల నెలకొని ఉన్న పరిస్థితుల గురించి సంబంధిత శాఖల అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సోమవారం మధ్యాహ్నం కురిసిన కుండపోత వర్షానికి జిల్లా కేంద్రంలోని కంఠేశ్వర్ కమాన్ వద్ద వర్షపు జలాలు నిలిచిపోయి ఒకింత ఇబ్బందులు ఎదురైన విషయాన్ని ప్రస్తావిస్తూ, ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సాధారణ జన జీవనానికి ఎలాంటి ఆటంకాలు కలుగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. భారీ వర్షాల వల్ల ఎక్కడ కూడా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం వంటివి వాటిల్లకుండా చూడాలన్నారు. వర్షపు జలాలు రహదారుల పై నుండి ప్రవహించే సమయాలలో లెవెల్ వంతెనలు, కాజ్ వేలు, ఇతర సమస్యాత్మక ప్రాంతాల మీదుగా రాకపోకలను నిషేధిస్తూ, ఇతర ప్రాంతాల మీదుగా వాహనాలను దారి మళ్లించాలని సూచించారు. వర్షాల వల్ల ఎక్కడైనా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు నీట మునగడం, విద్యుత్ తీగలు తెగిపోవడం, కరెంటు స్తంభాలు కూలితే వాటి పునరుద్ధరణ పనులను తక్షణమే జరిపించాలని ట్రాన్స్కో ఎస్.ఈ రవీందర్ ను ఆదేశించారు. జిల్లాలో ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా సాధారణ స్థాయిలోనే ఉందని అన్నారు. అయినప్పటికీ వాతావరణ శాఖ హెచ్చరికలకు అనుగుణంగా రానున్న ఐదు రోజులలో భారీ వర్షాలు కురిస్తే, వర్ష ప్రభావిత ప్రాంతాల నుండి ఏదైనా సమాచారం అందిన వెంటనే సహాయక చర్యలు చేపట్టేలా సిబ్బందిని సమాయత్తపర్చాలని అధికారులకు హితవు పలికారు. కాగా, ధరణి సమస్యలను పరిష్కరించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన నూతన ఆర్.ఓ.ఆర్ ముసాయిదా బిల్లు - 2024 పై ప్రజల నుంచి సీసీఎల్ఏ



వెబ్సైట్ ఎష్రీఖ్.వశ్రీఖఅస్త్రుఖు.స్త్రశీజ.ఱఅద్వారా సూచనలు, సలహాలు స్వీకరించడం జరుగుతోందని అన్నారు. దీనిపై జిల్లా స్థాయిలోనూ మేధావులు, రెవెన్యూ చట్టం పట్ల అవగాహన కలిగి ఉన్న వారితో వర్క్ షాప్ నిర్వహించి, వారి నుంచి సేకరించిన అభిప్రాయాలను క్రోఢీకరించి సీసీఎల్ఏ ప్రిన్సిపల్ సెక్రెటరీకి పంపించేలా తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టరేట్ అధికారులను ఆదేశించారు. ధరణి, ఎల్.ఆర్.ఎస్ పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు చొరవ చూపాలని, వారం పది రోజుల్లోపు అన్ని దరఖాస్తులను పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ ఎం. మకరంద్, ట్రైనీ కలెక్టర్ సంకేత్, ఆర్ అండ్ బీ, ఆర్టీసీ, పంచాయతీరాజ్, వ్యవసాయ, వైద్యారోగ్య, రెవెన్యూ, ఇరిగేషన్, ట్రాన్స్కో, మున్సిపల్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఎడపల్లి మండల గౌడ సంఘం నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు.మంగల్ పహాడ్ గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ... అసమానతల దోపిడీ వ్యవస్థపై బరసెలెత్తిన శ్రామిక బహుజన గెరిల్లాపోరాట యోధుడు సర్వాయి పాపన్న తెలంగాణ బహుజన స్వతంత్ర స్వాప్నికుడని అన్నారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ తెలంగాణ ప్రాంతానికి చేసిన సేవలను కొనియాడారు.బహుజన నాయకుడు పాపన్న ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు కిష్టగౌడ్, ఉపాధ్యాక్షుడు సుదీర్ గౌడ్, క్యాషియర్ కరుణాకర్ గౌడ్, సురేష్ గౌడ్,అరుణ్ గౌడ్,సుభాష్ గౌడ్, స్వరాజ్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, నవీన్ గౌడ్,కొమర గౌడ్, నాగరాజు, బట్టు హన్మాండ్లు,గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ భవన్ లో భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కేశ వేణు ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి అదే విధంగా వినాయక్ నగర్ లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేశ వేణు గారు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ప్రధానిగా దేశాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లారని రాజీవ్ గాంధీ తీసుకువచ్చిన విప్లవాత్మక ఆలోచన వల్లనే ఈ దేశం ఐటి రంగంలో ప్రపంచ దేశాలతో పోటీపడి విధంగా ఎదిగిందని ఆయన అన్నారు. రాజీవ్ గాంధీ కి ఉన్న దీర్ఘకాలిక ఆలోచనల వల్ల ఐటీ రంగాన్ని అభివృద్ధి చేయడం ద్వారా ప్రస్తుతం దేశంలో ఎంతో మంది ఐటి రంగంలో ఉపాధి పొందుతున్నారని, అదేవిధంగా 18 సంవత్సరాలకే యువతకు ఓటు హక్కు కల్పించి దేశ అభివృద్ధిలో యువకుల పాత్ర ముఖ్యమనే విధంగా తెలిపిన వ్యక్తి రాజీవ్ గాంధీ అని ఆయన అన్నారు. రాజీవ్ గాంధీ ఐటీ రంగాన్ని అభివృద్ధి చేయడం ద్వారానే కేటీఆర్ ఐటి మినిస్టర్ గా గతంలో ఉండడం జరిగిందని, అది కేవలం రాజీవ్ గాంధీ చొలువ అని కేటీఆర్ గుర్తు ఉంచుకోవాలని కేశ వేణు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ముందు రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామంటే దాన్ని పగలగొడతామని కేటీఆర్ మాట్లాడుతున్నాడని, అక్కడ తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టమని చెప్తున్నాడని, 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న కేటీఆర్ అసెంబ్లీ ముందు తెలంగాణ తల్లి విగ్రహం పెట్టకుండా ఏం చేశారని ప్రశ్నించారు. అదేవిధంగా రాజీవ్ గాంధీ విగ్రహం పై చేయి పెడితే కేటీఆర్ ను రోడ్లపై తరిమి కొడతామని రాజీవ్ గాంధీ గురించి మాట్లాడే హక్కు అర్హత కేటీఆర్ కు లేదు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు డిసిసిబి చైర్మన్ రమేష్ రెడ్డి, ముప్పా గంగారెడ్డి, జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు వేణు రాజ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు లింగం, సేవాదళ్ అధ్యక్షులు సంతోష్, వినయ్, రాజేష్, ఉష, ప్రభాకర్, నర్సింగ్, సాయి కుమార్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## కంటేశ్వర్ ఇస్కాన్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

### వేడుకలకు హాజరుకావాలని కలెక్టర్ కు ఆహ్వానం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్

ఈనెల 25వ తేదీన పులాంగ్ బ్రిడ్జి వద్ద గల శ్రీ విజయలక్ష్మి గార్డెన్స్ లో ఇస్కాన్ కంటేశ్వర్ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించనున్న శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలకు హాజరుకావాలని కోరుతూ సంస్థ ప్రతినిధుల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ అన్న అందుకే ఆహ్వాన పత్రిక అందజేశారు. ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు సంకీర్తనతో ప్రారంభం అయ్యి రాత్రి మహా హారతి అన్న ప్రసాదంతో ఈ జన్మాష్టమి వేడుకలు ముగుస్తాయని, ఈ కార్యక్రమంలో తప్పకుండా పాల్గొంటానని జిల్లా కలెక్టర్ తెలిపినట్లు కేంద్రం నిర్వాహకులు రామానంద ప్రబుదాస్ తెలిపారు. అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించే ఈ జన్మాష్టమి వేడుకలలో నగరంలోని భక్తులందరూ పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కలెక్టర్ కు ఆహ్వానాన్ని అందించిన వారిలో స్వామి యాదవ్, కమలాపురి సాయిలు ప్రభు, సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రేపు జిల్లా స్థాయి యోగాసనా పోటీలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

యోగ అసోసియేషన్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో ఈనెల 22న జిల్లా స్థాయి యోగాసన్న పోటీలో నిర్వహించనున్నట్లు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గంగాధర్ తెలిపారు. 13వ నిజామాబాద్ జిల్లా స్థాయి యోగాసన పోటీలను జిల్లా కేంద్రంలోని కిసాన్ గంజ్ లోని ఉమా మహేశ్వరి ఫంక్షన్ హాల్ లో నిర్వహించి ఉన్నామన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన వారు ఆగస్టు 31, సెప్టెంబర్ 1 సెప్టెంబర్ న జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారు. ఈ యోగాసన పోటీలు నిర్వహించే వివిధ కేటగిరీలను వివరించారు. 08-10,10-12,12-14,14-16,16-18,18-21, 21-25, 25-30, 30-35, 35-45, 45 పైబడిన వారికి ఈ పోటీలో ఉంటాయన్నారు. ఈ పోటీలలో పాల్గొనదలచిన వారు తమ జనన ధ్రువీకరణ పత్రం, మూడు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో ఉదయం 8 లోపు హాజరు కావాలన్నా. ఇతర వివరాలు కోసం గంగాధర్ 8074982200, ఐశ్వర్య కాలే 81064 20241 నంబర్లకు సంప్రదించగలరు.

# సీనియర్ వుమెన్ ఫుట్బాల్ రాష్ట్ర స్థాయి ధోరణికి వర్షం అడ్డంకి





### టాస్ తో గెలుపొందిన నిజామాబాద్ జిల్లా జట్టు
### రన్నర్ అప్ గా నిలిచిన మెదక్ జిల్లా జట్టు
### ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా జడ్జి సునీత కుంచాల

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సీనియర్ ఉమెన్ ఫుట్బాల్ ఛాంపియన్షిప్ ఫైనల్ మ్యాచ్ కు వర్షం అడ్డంకిగా నిలిచింది. గత నాలుగు రోజులు పాటు నిర్వహించిన ఈ టోర్నీలో భాగంగా ఫస్ట్ సెమి ఫైనల్ మ్యాచ్లో నల్గొండ జట్టును 0 - 2 గోల్ల తేడాతో ఓడించిన మెదక్ జట్టు ఫైనల్ కు చేరుకోగా సెకండ్ సెమి ఫైనల్ మ్యాచ్లో ఖమ్మం వర్సెస్ నిజామాబాద్ జట్టు తలపడ్డాయి. ఈ రెండు జట్ల మధ్య జరిగిన మ్యాచ్లో నిజామాబాద్ జట్టు క్రీడాకారిని గూగులోత్ సౌమ్య అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించి మూడు గోల్ద్ సాధించింది. అయితే ఆట ముగించే సమయానికి నిజామాబాద్ జట్టు మెదక్ జట్టుపై 0 - 3 గోళ్ళ తేడాతో ఏకపక్ష విజయం సాధించి ఫైనల్ కు చేరుతుంది. అయితే ఫైనల్ మ్యాచ్ కోసం నాలుగు గంటల వ్యవధి ఉండగా మ్యాచ్ ప్రారంభానికి ముందే ఒకసారిగా భారీ వర్షం కురిసింది. దీంతో నిర్వాహకులు టాస్ వేసి విజేతలను ప్రకటించడగా నిజామాబాద్ జట్టు విజయం సాధించింది. మెదక్ జిల్లా జట్టు రన్నర్ అప్ గా నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా జడ్జి సునీత కుంచాల చేతుల మీదుగా టాస్ వేశారు. అనంతరం గెలుపొందిన విజేతలకు ట్రోఫీలను బహుకరించారు. అనంతరం అతిధులను నిర్వాహకుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కవిత రెడ్డి ఫుట్బాల్ అకాడమీ చైర్మన్ డాక్టర్ కవితా రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఫుట్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి. పి. ఫాల్గుణ, జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ జావిద్, కేర్ ఫుట్బాల్ అకాడమీ కోచ్ గొట్టిపాటి నాగరాజ్, ఫ్రెండ్స్ ఫుట్బాల్ క్లబ్ ఫౌండర్ బండారి భక్త పాల్, గిరి, నరేష్ పాల్గొన్నారు.

# కలకత్తా ఘటనపై నిరసన తెలుపుతూ రక్షాబంధన్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రాఖీ పండుగ రోజు కూడా సొంత ప్రాంతాలకు వారి ఇండ్లలోకి వెళ్లకుండా కలకత్తాలో జరిగిన ఘటనపై నిరసన తెలుపుతున్న డాక్టర్లకు వారి నిరసనకు రక్షణ కల్పిస్తున్న పోలీస్ సిబ్బందికి ఐద్వా ఆధ్వర్యంలో రాఖీలు కట్టి నిరసన తెలిపారు. స్వయంగా రాఖీలు తయారుచేసి వాటిపై సేవ్ ద సేవియర్ సేవ్ ద ఉమెన్ సేవ్ ద చిల్డ్రన్స్ అని రాసి డాక్టర్లకు పోలీస్ సిబ్బందికి కట్టారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత మాట్లాడుతూ మనమంతా కులము మతము ప్రాంతీయ అనే తేడాలు లేకుండా అన్నా చెల్లెళ్ల లాగా అక్క తమ్ముడు లాగా కలిసి అందరం కలిసే బతుకుదాం, మనదేశంలో ఏ ఆడపిల్లకు ఎక్కడ ఏం జరిగినా కలిసికట్టుగా పోరాడుదాం అని, అందుకు ఐద్వా ఎప్పుడు ముందు ఉంటుందని, నిరంతరం ప్రజల్ని మహిళల్ని మేలుకొంపే అందుకు ఎప్పటికప్పుడు వస్తున్న సమస్యలపై ఆందోళన విషయంలో ముందుంటుందని అన్నారు. రేపు కలకత్తాలో జరిగిన అమ్మాయి విషయంలో న్యాయం జరగకపోతే దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటాలు ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు అనిత, కే. లావణ్య తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (21-08-24)MA_times of varha main (13-2).qxd 8/21/2024 6:53 AM Page 3



# నీటిగుంటలో వ్యక్తి మృతదేహం గుర్తింపు



**మృతుని మరణంపై అనుమానం వ్యక్తపరిచిన మృతుని తండ్రి**

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

నీటి గుంటలో వ్యక్తి మృతదేహం గుర్తించి, మృతుని మరణంపై అనుమానం వ్యక్త పరిచి, పోలీసులకు పిర్యాదు చేసిన ఘటన వెలుగు చూసింది. ఇంచార్జ్ ఎస్ ఐ గంగాధర్ తెలిపిన ప్రకారం వివరాలుఇలాయున్నాయి. గుత్ప (మాలపల్లి) గ్రామానికి చెందిన నాగుర్ల శ్రీకాంత్ తో, రెండు సంవత్సరాల క్రితం మాక్లూర్ గ్రామానికి చెందిన చిక్కెల నర్సయ్య కూతురు చిక్కెల శ్రీలతతో వివాహమ్మయ్యిది. వారికి 3 నెలల వయస్సుగల కూతురు యున్నది. వీరిమధ్యన గత కొన్ని రోజులుగ కుటుంబవిషయమై గొడవలు జరుగుచున్నవి. శ్రీలత గత 6 నెలలక్రితం డెలివరికి తల్లిగారి ఇంటికి (మాక్లూర్ )కు వెళ్ళింది. అప్పడి నుండి అక్కడే యుంటున్నది. దీనితో మృతుడు బార్యను కలవడానికి చాలాసార్లు మాక్లూర్ వెళ్ళిన ప్రతిసారి గొడవలు జరుగుచున్నాయని, 18 -08 2024 ఉదయం 11 గంటలకు, మాక్లూర్ కి వెళుచున్నానని చెప్పి, ఇంటికి తిరుగి రాలేదని, 20 -08 2024 నాడు ఉదయం 6బి30 గంటలకు మాగ్రామం శివారులోగల ఒక నీటిగుంటలో మృతదేహం యున్నదని మాగ్రామస్తుల ద్వారా తెలియడముతో, నేను నాభార్య నాగుర్ల నర్సుబాయ్, కుటుంబసభ్యులతో వెళ్ళి చూడగా, అది నాకొడుకు శ్రీకాంత్ దని గుర్తించి, మృతి పట్ల అనుమానం యున్నదని, మృతుని తండ్రి నాగుర్ల నర్సయ్య, మాక్లూర్ పోలీసులకు పిర్యాదు చేశారు. దీనితో పోలీసులు సంఘటన స్థలానికి వెళ్ళి పరిశీలించి మృతదేహన్ని పోస్ట్ మార్టం నిమిత్తంనిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, ధర్యాప్తు చేపడుతున్నామని, మాక్లూర్ ఇంచార్జ్ ఎస్ ఐ గంగాధర్ తెలిపారు.

## గోవు ను రక్షించిన అగ్నిమాపక, గోరక్షక సిబ్బంది



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని మిషన్ భగీరథ కార్యాలయం వెనుక ఉన్న సెప్టిక్ ట్యాంక్ లో పడిన ఓ గోమాతను అగ్నిమాపక శాఖ రెస్క్యూ టిమ్ రక్షించింది. మండల పరిషత్ కార్యాలయం ఆవరణ లోని మిషన్ భగీరథ కార్యాలయం వెనుక సెప్టిక్ ట్యాంక్ లో మంగళవారం గోవు ప్రమాదవ శాత్తూ జారిపడింది. స్థానికులు గోశాల రక్షణ కమిటీ సభ్యులకు సమాచారం అందించడంతో వారు ఘటన స్థలానికి చేరుకొని అగ్నిమాపక సిబ్బందికి సమాచారం చేరవేశారు. తాళ్ళ సహాయంతో గోవుని పైకి తీసి కాపాడారు. అగ్ని మాపక శాఖ అధికారి గంగాదాస్, గోపాల మిత్ర పశువైద్యులు ఆరిఫ్, అగ్నిపాపక సిబ్బంది నజీమ్, శ్రీనివాస్, చక్రేశ్వర గోశాల రక్షణ సభ్యులు చరణ్ , భావేశ్, వెంకటేష్, విలాస్, గన్ శామ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రొ.ముత్యం మరణం సాహితీ లోకానికి తీరని లోటు

### న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఆకుల పాపయ్య



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రముఖ రచయిత, పరిశోధన సాహిత్య రంగంలో కృషిచేసిన ప్రొఫెసర్ ముత్యం మరణం సాహితి రంగానికి తీరని లోటు అని న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య అన్నారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నగర కమిటీ ఆధ్వర్యంలో నీలం రామచంద్రయ్య భవన్ లో ప్రముఖ రచయిత సాహితీ విమర్శకుడు శ్రీకాకుళం సాహిత్యం పైన కృషిచేసిన ప్రొఫెసర్ ముత్యం సంతాప సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఆకుల పాపయ్య ప్రసంగిస్తూ కామ్రేడ్ ముత్యం మృతి విప్లవోద్యమానికి ప్రజా ఉద్యమానికి తీరని లోటని అన్నారు. కామ్రేడ్ ముత్యం నిజాంబాద్ జిల్లా బాచుపల్లి వాస్తవ్యుడని, విద్యార్థి దశలో పి డి ఏస్ యు ఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్షుడిగా గెలుపొంది పనిచేశారని చెప్పారు. అనంతరం వృత్తిరీత్యా ప్రొఫెసర్ గా మారిన అనేక అంశాల పై పుస్తకాలు వ్రాసారని తెలియజేశారు. ముఖ్యంగా శ్రీకాకుళం ఉద్యమంపై పరిశోధన చేసి పుస్తకాన్ని రాశారని చెప్పారు. తన జీవిత కాలంలో 30 పైగా పుస్తకాలు రచించారని తెలియజేశారు కామ్రేడ్ ముత్యం రచించిన చిందు ఎల్లమ్మ జీవిత కథ వారి జీవనం పై రాసిన వ్యాసాలు కథనాలు అత్యధిక ప్రజాదరణ పొందాయని అన్నారు. తన ఉన్న కాలమంతా సాహితీ రంగానికి కృషి చేశారని వారు అకస్మాత్తుగా మరణించడం సాహితోద్యమానికి తీరనిలోటని తెలియజేశారు. కామ్రేడ్ ముత్యం మృతికి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నిజామాబాద్ జిల్లా కమిటీ తరఫున విప్లవ జోహార్లు తెలియజేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమానికి నగర కార్యదర్శి నీలం సాయిబాబా అధ్యక్షత వహించగా ప్రజాసంఘాల నాయకులు జి. భూమయ్య, శివకుమార్, వనమాల సత్యం, టి. భాస్కర్, జి. రమేష్, రాజు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు..





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 80వ జయంతి వేడుకలను ఎడపల్లి మండల దుబ్బతండా గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈమేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ శంకర్ నాయుడు ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నాయకులు మాట్లాడుతూ...రాజీవ్ గాంధీ అకాలమరణం దేశానికి తీరని లోటని అంతటి మహోన్నత వ్యక్తి చూపిన దారిలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఐరండ్ల నవీన్, రత్నాకర్ రెడ్డి, రామావత్ మోహన్, పత్లోత్ ,మగయ్య, ధరవ త్ శంకర్, రమవత్ చంద్రు, చత్రు, ఎజాస్, శేఖర్, రంజిత్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో విస్తృత పర్యటన చేసిన ఎమ్మెల్యే ధన్ పాల్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మునిసిపల్ పరిధిలో అర్బన్ శాసనసభ్యుడు ధన్ పాల్ సూర్యనారాయణ, మున్సిపల్ కమీషనర్ మంద మకరంద్ తో కలిసి పలు డివిజన్లో పర్యటించారు. మొదట దేవిటాకీస్ రోడ్ లో ఉన్న సర్వజనిక్ స్మశానవటిక, కంటేశ్వర్ స్మశానవాటిక, గాజుల్ పేట్ స్మశానవాటికల్లో మౌలిక సౌకర్యల కల్పనలో భాగంగా ప్రహరీ గోడ, స్నానపు గదులు, బోర్, మోటర్, స్టోర్ రూమ్, వంటి సౌకర్యాలు, నిర్మాణ కార్యక్రమాలు చేపట్టాలని ఎమ్మెల్యే కమీషనర్ కు సూచించారు. నిన్న కురిసిన భారీ వర్షానికి రైల్వే కామన్ వద్ద వాహనాలు చిక్కుకున్న సంఘటన ప్రాంతాన్ని ఎమ్మెల్యే సందర్శించి దానికి గల కారణాలు కమిషనర్ ను అడిగి తెలుసుకొని ఇలాంటి అకాల వర్షాలకు ప్రజలు ఇబ్బందులు పడకుండా తగు చర్యలు తీసుకోవాలని, డ్రైనేజీ పూడికలు, డ్రైనేజీ కాలువలు రోజు శుభ్రం చేయాలనీ, మునిసిపల్ కమిషనర్, సిబ్బందికి సూచించారు. అదేవిధంగా నగరంలో డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ మురళి, ఏ ఈ పావని, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మినారాయణ, బీజేపీ మున్సిపల్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ న్యాలం రాజు, నాయకులు ప్రభాకర్, ఆకుల శ్రీనివాస్, శిలా శ్రీనివాస్, మున్సిపల్ ఉన్నత అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాక్లూర్ మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు





టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యములో స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి కొబ్బరికాయలు కొట్టి నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవిప్రకాష్ మాట్లాడుతూ,రాజీవ్ గాంధీ భరతదేశానికి ప్రధానిగాయుండి బడుగుబలహీనవర్గాలకు ఎన్నో సేవలంధించి దేదాన్ని ముందుకు నడిపించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భముగా చేసిన వాగ్దానాలలో నాలుగింటిని అమలు పరిచిందని అన్నారు. రెండులక్షల ఋణమాఫిని, 3 దపాలుగా అమలు పరిచిందని, అందులో కొందరికి బ్యాంక్ సిబ్బంది నిర్లక్ష్యమువలన శాంకేతికలోపాలవల్ల కొందరికి ఋణమాఫీ జరుగలేదాన్నారు. ఇప్పడివరకు మన సి.యం. రేవంత్ రెడ్డి రైతు ఋణ మాఫీకొరకు 31 వేలకోట్లు మంజూరు చేశారని అందులో 18 వేలకోట్లు ఋణమాఫీ చేయడం జరిగిందని, ఇంకా 13 కోట్లు నిలువయున్నాయని, దీనివలన అర్హులైన రైతులకు ఋణమాఫీ జరుగుతుందని తెలియజేశారు. కార్యక్రమములో రవిప్రకాష్ తోపాటు మండల్ మీడియా కన్వీనర్ జైల్సింగ్, మండల కాంగ్రెస్ పార్టీఉపాపధ్యక్షులు మోతే చిన్న రాజేశ్వర్. దేవానంద్, మామూళ్ళ శ్రీనివాస్, కలీల్ పాషా, ప్రవీణ్, నాయూమ్, విఠల్, బ్యాగరి రవి, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి యోగ పోటీలలో మధన్ పల్లి విద్యార్థుల ప్రతిభ




టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

జిల్లా స్థాయి యోగ పోటీలలో మాక్లూర్ మండల మదన్ పల్లి ఉన్నత పాఠశాల విద్యార్తిని విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. 5 వ జిల్లాస్థాయి యోగాపోటి విభాగంలో మదన్ పల్లి ప్రభుత్వఉన్నత పాఠశాల విద్యార్థులు, జూనియర్ బాలుర విభాగంలో 9 వతరగతి విశాల్, గోల్డ్ మెడల్ సాదించిగా, ద్వితీయ బహుమతి,( సిల్వర్) 10 వ తరగతి విద్యార్థి తరుణ్ సాధించారు. కళాత్మకమైన సోలో విభాగంలో ఎన్ శరణ్య, 9 వ తరగతి కాలాత్మాకమైన జంట విభాగం లో ప్రధమ బహుమతి,పి సౌజన్య, మరియు మానుష, 9వ తరగతి చదువుచున్న విద్యార్థినులు ద్వితీయ బహుమతి సాధించారు . వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలులు మంజుల, వ్యాయామ ఉపాద్యాయురాలు ఇందిర, పాఠశాల ఉపాధ్యాయులు ప్రసన్న లక్మి, విజయలక్ష్మి, రాజకుమారి, రాజరాణి చక్రధర్, మునీరొద్దిన్, సురేష్, నాన్ టీచింగ్ సిబ్బంది అజయ్, వెంకట్ రావు, విజయలక్ష్మి,తదితరులు ఘనంగా సన్మానించారు.

## జనసేనలోకి భారీగా యువత చేరిక


### పవన్ కళ్యాణ్ ఆశయాలు సిద్ధాంతాలు నచ్చి ఆకర్షితులై ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ సమక్షంలో చేరిక...



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కెపిహెచ్బి కాలనీ నైంత్ ఫేస్ గోకుల్ ప్లాట్స్ యువకులు జనసేన పార్టీ అధ్యక్షుడు కొణిదల పవన్ కళ్యాణ్ ఆశయాలు సిద్ధాంతాలు నచ్చి ఆకర్షితులై కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ సమక్షంలో వారి నివాసం రాంకి విల్లా వద్ద జనసేన నాయకులు శ్రీనివాస్ గోవిందా ఆధ్వర్యంలో జనసేన పార్టీలోకి చేరడం జరిగింది , జనసేన పార్టీలో చేరిన వారిలో ఎం .రమేష్ ,బి . శంకర్రావు , చాంద్ భాష, ఎం.శివకుమార్ , వి.నాగేంద్ర రెడ్డి, వి .శివ , వెంకట్ రాములు , వి .గంగాధర్ . ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతు తెలంగాణలో కూడా జనసేన పార్టీ బలోపేతం చేయుటకు కార్యకర్తలు అందరూ సమీక్షగా పనిచేయాలని జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పాలన సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమం లో కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన నాయకులు కొల్లాశంకర్ , 114 డివిజన్ ప్రెసిడెంట్ కలిగినీడి ప్రసాద్ ,వీర గద్దం ,మోహన్, పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

**సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన జగదీశ్వర్ గౌడ్, జీవిఆర్**



**భాదితులకు అండగా ముఖ్యమంత్రి సహాయనిది... జగదీశ్వర్ గౌడ్, జీవిఆర్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ నివాసి జి శిరీష (27) వైఫ్ /ఆఫ్ రమేష్ అనారోగ్యంతో కూకట్పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలోని రెమెడీ హాస్పిటల్ లో చికిత్స పొందిన అనంతరం శేరిలింగపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ కార్యాలయాన్ని సంప్రదించగా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేయించి, వారికి మంజూరు అయిన చెక్కును నియోజకవర్గ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు తో కలిసి బాధితురాలికి అందచేశారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్ ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు శిరీష సత్తూర్,మారొల్ల శ్రీనివాస్, డి.ప్రభాకర్, లింగం, రమేష్ తదితరలు పాల్గొన్నారు.

# యువత రాజీవ్ గాంధీని ఆదర్శంగా తీసుకోవాలి

**దేశం కోసం ప్రాణాలర్పించిన రాజీవ్ గాంధీ**

**సాంకేతిక విప్లవానికి ప్రతీక రాజీవ్**

**రాజీవ్ గాంధీని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలి**

**రాజీవ్ గాంధీ కి నివాళులు అర్పించడం అంటే సమాజానికి మేలు చేసినట్లే**

**కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ, ఇంచార్జి బండి రమేష్,**

**శేరి సతీష్ రెడ్డి, తూము వేణు**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



దివంగత భారత ప్రధాని రాజీవ్ గాంధీని యువత ఆదర్శంగా తీసుకోవాలని కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ బండి రమేష్ అన్నారు. దివంగత భారత ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆసియాలో అతిపెద్ద కాలనీగా పేరొందిన కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీ ఫోరమ్ మాల్ చౌరస్తాలో గల రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్వే సత్యనారాయణ బండి రమేష్ మాట్లాడుతూ ఈ దేశంలో సాంకేతిక విప్లవాన్ని తీసుకొచ్చిన మహోన్నత యోధుడు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని గుర్తు చేశారు. రాజీవ్ గాంధీ తన పాలనలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి భారత దేశ సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. భారతదేశ ప్రధానిగా రాజీవ్ గాంధీ ఆయన పాలనలో ఎన్నో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఈ దేశంలోని నిరుపేదలకు మేలు చేశాయని గుర్తు చేశారు. ఇందిర కుటుంబం దేశం కోసం బలిదానాలు చేశారని అలాంటి కుటుంబం సారాధ్యంలో కొనసాగుతున్న కాంగ్రెస్ పార్టీలో పనిచేయడం అదృష్టంగా భావించాలని అన్నారు. యువకులు రాజీవ్ గాంధీని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగితే వారి జీవితాల్లో భావి భారత పౌరులు కాగలరని అన్నారు. రాజీవ్ చూపిన బాటలో ఈ తరం యువత ముందుకు సాగితే వారి జీవితాల్లో నాయకత్వానికి ప్రతీకగా ఉండడం ఖాయమన్నారు. రాజీవ్ గాంధీ సతీమణి సోనియాగాంధీకి, ఆయన కుమారుడు రాహుల్ గాంధీకి రెండుసార్లు దేశ ప్రధానిగా అవకాశం వస్తే సున్నితంగా తిరస్కరించి త్యాగం చేసిన గొప్ప త్యాగరీతికి ప్రతీక గాంధీ కుటుంబం అన్నారు. భవిష్యత్తులో రాహుల్ గాంధీ ఈ దేశానికి ప్రధాని కావడం ఖాయమని తద్వారా భారత దేశంలో ఉన్న అన్ని వర్గాలకు న్యాయం జరగడం తథమని ఈ సందర్భంగా సర్వే సత్యనారాయణ, బండి రమేష్ లు గుర్తు చేశారు. కార్యక్రమంలో...టీపీపీసీ సత్యం శ్రీరంగం, కూకట్పల్లి మాజీ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ శేరి సతీష్ రెడ్డి, బి బ్లాక్ ప్రెసిడెంట్ తూము వేణు, రేష్మమ్మ, 114 డివిజన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, పొన్నం రజిత, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంజీవరావు, స్టేట్ మహిళా నాయకురాలు పుష్ప రెడ్డి , యూత్ కాంగ్రెస్ సునీల్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ అరవింద్ రెడ్డి, కృష్ణ రాజ్ పుత్, మేకల మైఖేల్, ఫణీంద్ర కుమార్, ప్రకాష్, గంధం రాజు,అక్బర్, నయీమ్, రాజా ముదిరాజ్, లుంగీ రాజు, శేషగిరిరావు, రంగస్వామి, సీనియర్ కాంగ్రెస్ మహిళా నాయకురాలు సంధ్యారాణి, మారుతి, యమునా,వనజ,రేణుక, లక్ష్మి, పద్మజ, వెంకటేశ్వరరావు, సోను, సూరిబాబు, దగ్గడు రాజు, కాంగ్రెస్ అనుబంధ సంస్థలు ఎన్ ఎస్ యూ ఐ, ఎస్సి సెల్ , బీసీ సెల్ , మైనార్టీ సెల్ పాల్గొ న్నారు.

## తాసిల్దార్‌కు సన్మానం..



టైమ్స్ ఆఫ్ వార్త-మెండోర

ముక్కాల మండల రెవెన్యూ అధికారి. శ్రీకాంత్ 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ సేవలకు అవార్డును స్వీకరించినందున మండల అంగన్వాడి కార్యకర్తలు శ్రీమతి అమీనా బేగం .వాణి జ్యోతి వరలక్ష్మి, గంగ జమున మండల కార్యాలయంలో సన్మానించినారు.

## యువతకు రాజకీయాల్లో మార్గదర్శకుడుగా నిలిచే గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

భారత దేశ 7వ ప్రధాని 80వ పుట్టిన రోజును పురస్కరించుకుని వారి జయంతి సందర్భంగా గంగారాం గ్రామంలో ఉన్న వారి విగ్రహానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు,ఎం.బి.సి చైర్మన్ జేరిపేటి జైపాల్ తో కలిసి నివాళులు అర్పించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ఐటిలో హైదరాబాద్ నిలబడడానికి ముఖ్యకారకులు రాజీవ్ గాంధీ తీసుకువచ్చిన సంస్కరణలే అని గుర్తుచేశారు, మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ హత్య తరువాత,రాజీవ్ గాంధీ 40 సంవత్సరాల వయస్సులో భారతదేశానికి అత్యంత పిన్న వయస్కుడైన ప్రధానమంత్రి అయ్యాడని,యూత్ కాంగ్రెస్ అధ్యక్షలుగా వారు చేసిన సేవలు యువతకు ఎంతో మార్గ దర్శనంగా నిలుస్తూ రాజకీయాలో రణించేలా చేస్తుందని అన్నారు. ఓటింగ్ వయస్సును తగ్గించడం,పంచాయతీరాజ్,టెలికాం ఐటీ విప్లవం మరియు స్థిరమైన శాంతి ఒప్పందాలను బలోపేతం చేయడం వంటి బహుళ జోక్యాల ద్వారా – 21వ శతాబ్దంలో భారతదేశాన్ని మార్చా రని,దేశానికి అతిపిన్న వయసులో ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించి ఎన్నో సంస్కరణలు తీసుకు వచ్చిన నాయకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు.దేశానికి కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు దేశ ఆర్థిక వ్యవస్థ నిలదొక్కుకుని నేడు ప్రపంచ దేశాలకు పోటీ ఇచ్చే స్థానంలో ఉందని, భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ దేశానికీ చేసిన సేవలను ప్రతి ఒక్కరు గుర్తుచేసుకోవలని అన్నారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు,డివిజన్ అధ్యక్షులు,మహిళల అధ్యక్షులు,నాయకులు,కార్యకర్తలు,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఏరియా నూతన జిఎం దేవేందర్‌కు సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి



సింగరేణి ఏరియా నూతన జిఎం గా ఇటీవల బాధ్యత లు స్వీకరించిన ఏరియా జి ఎం జి దేవేందర్ ను మంగళవారం ఏరియా జిఎం కార్యాలయంలో ఏరియా వ ర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్(డబ్ల్యాపిఎస్ అండ్ జిఎ) ఆధ్వర్యంలో ఘనంగా సన్మానిం చారు. ఈ సంద ర్భంగా డ బ్ల్యూపిఎస్ అండ్ జిఎ క్రీడాకారులు, క్రీడాకారిణిలు, కళాకారులు ఏరియా జిఎం జి దేవేందర్ ను శాలువాతో ఘనంగా సన్మానించి, మొక్కను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, క్రీడల గౌరవ కార్యదర్శి కార్తీక్, క్రీడల సమన్వయకర్త రవికుమార్, జనరల్ కెప్టెన్ టి చిన్నయ్య, వివిధ క్రీడల కెప్టెన్లు, క్రీడాకారులు, సీనియర్ క్రీడాకారులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటుంది..



**రోడ్డు ప్రమాదానికి గురైన కార్యకర్త ను స్థానిక నాయకులతో కలిసి పరామర్శించిన బండి రమేష్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై ఇంటికే పరిమితమైన బాలానగర్ చెరబండ రాజు కాలనీ కి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త తాటికొండ వంశీని మంగళవారం కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు ప్రభుత్వపరంగా అవసరమైన సహాయాన్ని అందజేస్తామని రమేష్ వంశీకి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. నాయకులు సత్యం శ్రీరంగం, నాగిరెడ్డి , తూము వేణు, శ్రీకాంత్ గౌడ్, శివకుమార్ గౌడ్, తదితరులు ఉన్నారు

## బాలనగర్ పరిధిలోని వరద ముంపు ప్రాంతాలను పరిశీలించిన ఇంచార్జి బండి రమేష్

**కార్యక్రమం లో పాల్గొన్న సత్యం శ్రీరంగం, ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు,**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ మంగళవారం బాలనగర్ పరిధిలోని వరద ముంపు ప్రాంతాలను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. నవజీవన్ నగర్, కళ్యాణ్ నగర్ బస్తిల్లోకి నీళ్లు వచ్చాయని స్థానికులు రమేష్ తో పేర్కొన్నారు ఈ రెండు బస్తీల మధ్య నడకవంతెన అవసరం అన్న స్థానికుల ఫిర్యాదు మేరకు రమేష్ అక్కడినుంచి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ తో ఫోన్లో మాట్లాడారు ఇక్కడ ప్రజలకు అవసరమైన ఏర్పాట్లు చేయవలసిందిగా సూచించారు దీనికి జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించారు అక్కడ 60 అడుగుల నాలా 30 అడుగులకు కుదించుకుపోవడం పై అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, ఏ బ్లాక్ అద్యక్షులు నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ అధ్యక్షులు మధు గౌడ్ నాయకులు పులి శివకుమార్, గౌడ్, శ్రీకాంత్ పటేల్, కృష్ణ రాజ్ పుత్, ప్రసన్నకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బాన్సువాడలో ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త -బాన్సువాడ



భారత దేశ మాజీ ప్రధాని,భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా మంగళవారం నాడు బాన్సువాడ పట్టణం లోని విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన మాజీ స్పీకర్,మాజీ మంత్రి,బాన్సువాడ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి ,రాష్ట్ర అగ్రోస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు .పాల్గొన్న ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు.

## పేదల పెన్నిధి రాజీవ్ గాంధీకి ఘన నివాళి



టైమ్స్ ఆఫ్ వార్త-మోతె

కోదాడ మోతె పేదల పెన్నిధి రాజీవ్ గాంధీ కి ఘన నివాళి అర్పించారు మంగళ వారం మండల కేంద్రం లో మండల కాంగ్రెస్ పార్టీ అద్వర్యం లో ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ 78 వ జయంతి సందర్భంగా రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు కేక్ కట్ చేసిన అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో రోగులకు అరటి పండ్లు పంపిణీ చేశారు అనంతరం ఆయన మా ట్లాడుతు దేశం కోసం ప్రాణాలు త్యాగాలు చేసిన మహనీయులను ఏనాటికీ మరువ వద్దని నిరంతరం ప్రజల కోసం పరి తపించి పని చేసిన గొప్ప వ్యక్తి ని కోల్పోయామని తెలిపారు ఈ కార్యక్రమం లో మాజి జడ్పీ టీసీ పందిళ్ళ పల్లి పుల్లారావు కిసాన్ సెల్ రాష్ట్ర కో అర్డి నేటర్ ముది రెడ్డి మధు సుధన్ రెడ్డి మండల వర్కింగ్ ప్రసిడెంట్ పులి ఈదయ్య సామ చిన్న వెంకట్ రెడ్డి మాజి మహిళా అధ్యక్షురాలు నంద్యాల అరుణమ్మ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కొరిపల్లి విక్రమ్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెలుగు వీరన్న సోషల్ మీడియా మండల అధ్యక్షులు ఆర్వ పల్లి గణేష్ మాజి సర్పంచ్ లు మాజి యం పి టి సి లు కామల్ల కోటయ్య సామ పెద వెంకట్ రెడ్డి బొడ్డు నర్సయ్య సాలయ్య కాంగ్రేఎస్ పార్టీ సీనియర్ నాయకులు నోముల వెంకన్న గద్దె గణేష్ నల్లాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం



టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

దేశ ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన గొప్ప నాయకుడు దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని, దేశానికి ఎనలేని సేవలు చేసిన ఆయన సేవలు చిరస్మరణీయమని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి సోత్కు సుదర్శన్ లు తెలిపారు. మంగళవారం పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో రాజీవ్ గాంధీ 80వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ, దేశంలో 18 సంవత్సరాలు వయస్సు నిండిన యువతకు ఓటు హక్కు కల్పించడం, దేశంలో ఐటీ రంగాన్ని ప్రవేశపెట్టడం,బ్యాంకులను జాతీయం చేసిన ఘనత రాజీవ్ గాంధీకి దక్కుతుందని కొనియాడారు.దేశంలో పేద ప్రజలు ఉండదనే ఉద్దేశంతో గరీభ్ హటావో నినాదంతో పేద ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టారని తెలిపారు. ప్రతి ఒక్కరూ రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పుల్లూరి లక్ష్మణ్,ఎస్సీసెల్ పట్టణ అధ్యక్షుడు నెరువట్ల శ్రీనివాస్, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు ఎండి ఆఫీస్, మైనార్టీ పట్టణాధ్యక్షుడు ఎండి జమీల్, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎండి నయీం, నాయకులు బూడిద శంకర్, ఎండి సుకూర్, జబల్పూరి నర్సోజీ, బుర్ర ఆంజనేయులు గౌడ్, మహిళా నాయకురాలు నగూరి రాధ, ఇసాక్, జావిద్ ఖాన్, శ్రీనివాస్, అందుగుల లక్ష్మణ్, భూకాల సంతోష్, నిజాం రాజు, విజయ్, సాగర్, తదితరులు పాల్గొన్నారు

TIMES OF VARTHA (21-08-24)MA_times of varha main (13-2).qxd 8/21/2024 6:53 AM Page 5



# ఆ కార్యదర్శి రూటే సపరేటు...!


## మా పంచాయతీ కార్యదర్శి మాకొద్దు మహా ప్రభో.. చిన్నబీరవల్లి గ్రామ ప్రజలు..

- గ్రామ పంచాయతీలో కనిపించని కార్యదర్శి
- పూర్తిగా గాలి కొదిలేసిన పారిశుద్ధ్యం
- పారిశుధ్య లోపంతో ప్రబలుతున్న విష జ్వరాలు









టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల పరిధిలో 22 గ్రామాలకు 21 మంది కార్యదర్సులు విధులు నిర్వహిస్తున్నారు.కొందరు రెండేసి గ్రామాలకు ఇంచార్జీలు ఉన్నారు. కానీ మండలంలో విధులు నిర్వహిస్తున్న కార్యదర్శుల అందరిలో చిన్న బీరవల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి రూటే సపరేటు.. ఆయనకు పై అధికారులు మాటంటే లెక్క ఉండదు.. తను చేస్తున్న విధుల పట్ల సమయ పాలన ఉండదు... పంచాయతీ కార్యాలయం లో ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన కార్యదర్శి రైతు వేదికలో విశ్రాంతి తీసుకుంటూ తనకు నచ్చిన సమయంలో పనులు చక్కదిద్దుకుంటూ తన ఇష్టారాజ్యంగా నడుచుకుంటున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామానికి కార్యదర్శిగా నియమితులై సుమారు మూడు సంవత్సరాలు గడుస్తున్న గ్రామంలో చాలా మందికి తమ కార్యదర్శి ఎలా ఉంటారో కూడా తెలియదు అంటే కార్యదర్శి పని తీరుకు అద్దం పడుతుంది. ఇటీవల గ్రామాల్లో సర్పంచ్ ల పదవీకాలం ముగియటంతో కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు పూర్తిస్థాయిలో గ్రామాభివృద్ధిపై దృష్టి పెట్టవలసి వస్తుంది. ఇదే సందర్భంలో కార్యదర్శులు విధుల్లో మరింత కష్టపడి గ్రామంలో మరింత బాధ్యతగా పనిచేయాల్సి ఉండగా తమ కార్యదర్శి సమయపాలన పాటించకుండా విధులు నిర్వహిస్తున్నారని,గ్రామంలో పారిశుద్ధ్యం పూర్తిగా గాలికొదిలేయడంతో గత నెల రోజులుగా గ్రామం అంతా విష జ్వరాలు డేంగి, టైఫాయిడ్ తో పాటు పలు ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నట్లు గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పంచాయతీ కార్యదర్శి కార్యాలయానికి ఎప్పుడు వస్తారో ఎప్పుడు పోతున్నారో ఎవరికి కనిపించడం లేదంటూ గ్రామ పంచాయతీ కార్యాలయం ఎప్పుడు చూసిన తాళం వేసి అక్కడ ఉన్నా ఇక్కడ ఉన్న అంటూ సమాధానం చెప్తూ దాట వేస్తున్నాడని గ్రామ ప్రజలు తెలుపుతున్నారు. ఏదైనా అత్యవసరం అయితే తను నివాసం వుండే మధిరకు పిలిపించికొని సంతకం చేస్తున్నారని వాపోతున్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించుటలో పంచాయతీ కార్యదర్శి విఫలమైతున్నారని గ్రామ పెద్దలు బహిరంగంగా మాట్లాడుకుంటున్నారు.గ్రామాల అభివృద్ధి కోసం వచ్చే నిధులను దేనికోసం ఖర్చు చేస్తున్నారనేది కూడా తెలియకుండా పోతుందని వాపోతున్నారు.ఇదిలా ఉండగా మరికొన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు 11 గంటల సమయం అయితే చాలు,అక్కడ మీటింగ్ ఉంది ఇక్కడ మీటింగ్ ఉంది ఉన్నట్లు, ఇక్కడి వారికి అక్కడ ఉన్నట్లు చెప్పుకుంటూ విధులకు డుమ్మా కొడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. చిన్నబీరవల్లి గ్రామ పంచాయతీ కార్యాలయానికి తాళం వేసీ గత కొన్ని రోజులుగా ఉంటుందని,గ్రామ పంచాయతీ కార్యాలయం పరిసర ప్రాంతాల్లో మొత్తం చెత్త చెదారంతో బుజులు పట్టి దర్శనమిస్తుందని గ్రామస్తులు గ్రామ పంచాయతీ కార్యదర్శి పని తీరుపై ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పంచాయితి కార్యదర్శులు సక్రమంగా విధులకు హాజరై గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, విధులకు సక్రమంగా రాకుండా ఉండే పంచాయతీ కార్యదర్శిలపై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు

## గ్రామస్థాయిలో బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేయాలి



టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

రాజకీయ పార్టీలకు అతీతంగా బీసీ ఉద్యమాన్ని తీవ్రతరం చేసి, గ్రామస్థాయికి తీసుకోవాలని బీసీ ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని బీసీ భవనంలో మంగళవారం జిల్లా ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించగా, ఈ సమావేశానికి జిల్లాలోని వివిధ మండలాల బీసీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిసి ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో బీసీ డిక్లేషన్ పేరిట బీసీ ప్రజలకు అనేక హామీలు ఇవ్వడం జరిగిందని, అందులో ముఖ్యంగా బీసీ జనగణన ఆరు నెలల నిర్వహించి, స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీలకు 40 శాతం కేటాయిస్తామని, ఆ తర్వాతనే స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. కానీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ బీసీ ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చడంలో దాటవేత ధోరణి అవలంబిస్తుందని ఆరోపించారు. దేశవ్యాప్తంగా బిజెపి పార్టీ సైతం గతంలో జరిగిన ఎన్నికల్లో బీసీ ప్రజలకు దేశవ్యాప్తంగా కుల గణన చేస్తామని హామీ ఇచ్చి, ఆ హామీని నిలబెట్టుకోకుండా వంచిందని ఆరోపించారు. ఇప్పటికైనా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బీసీ కులగణన చేయడానికి ముందుకు రావాల్సిందిగా డిమాండ్ చేశారు. అదేవిధంగా కామరెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి డిమాండ్ చేశారు. కుల గణన నిర్వహించకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సివస్తే కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన విధంగా 42 శాతం బీసీ ప్రజలకు కేటాయించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో పలు తీర్మానాలు ప్రవేశపెట్టి, ఆమోదించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట దీక్ష, జిల్లాలోని ఎంపీ, ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు అందజేయడం, ఉద్యమాన్ని గ్రామస్థాయికి తీసుకపోవడం వంటివి కలవు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు వడ్డేపల్లి మనోహర్, గుమ్ముల శ్రీనివాస్, నరెడ్ల శ్రీనివాస్, కర్రి లచ్చన్న, రాజేశం గౌడ్, బుద్ధి చంద్రమౌళి, వైద్య భాస్కర్, చంద్రగిరి చంద్రమౌళి, సాగపురి భీమ్ సేన్, గుంటుక సోమన్న, పాయిరాల రాములు, మొగిలి లక్ష్మణ్ ,జైపూర్ మండల నాయకులు మల్లేష్, బండ సతీష్, రామగిరి రాజన్న చారి, అంకం సతీష్, నెన్నెల మండల నాయకులు దండే భూమన్న, పంపరి వేణుగోపాల్, యువజన నాయకులు చంద్రకాంత్, సలీం పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలపై సిఐటియు సంతకాల సేకరణ



టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో గెలిచిన కార్మిక సంఘం గుర్తింపు పత్రం తీసుకోకపోవడం వలన కార్మికుల సమస్యలు పేరుకు పోతున్నాయని, సమస్యల పరిష్కారం కొరకు సింగరేణి కాంగ్రెస్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) ఆధ్వర్యంలో మంగళవారం నుండి కార్మికుల సంతకాల సేకరణ కార్యక్రమం ప్రారంభించినట్లు యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి అల్లి రాజేందర్ తెలిపారు. మంగళవారం ఆయన ఏరియాలోని కాసీపేట 2 గనిని సందర్శించి, కార్మికులకు విషయాలు వివరిస్తూ, కరపత్రాలు పంచుతూ, సంతకాలు సేకరించారు. ఈసందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ, సింగరేణికి గత ఆర్థిక సంవత్సరం వచ్చిన లాభాలను కార్మికులకు తెలియజేసి, అందులో నుండి కార్మికులకు లాభాల వాటా ప్రకటించాలన్నారు. సిఎంపిఎఫ్ రెండు సంవత్సరాల చిట్టీ లు ఇవ్వలేదని, ఆన్ లైన్ లో ఉన్న తప్పులు సరి చేయాలని కోరారు. 190/240 మాస్టర్లు ఉన్న కార్మికులకు జనరల్ మజ్దూర్ ఇవ్వాలని, రిటైర్డ్ కార్మికులకు రివైజ్డ్ పెన్షన్, గ్రాట్యుటీ చెల్లించాలన్నారు. కార్మికుల సొంతింటి కలను సాకారం చేయాలని, పెర్క్స్ పై ఐటి మినహాయింపు వంటి సమస్యలు పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా ఎన్నికల్లో గెలిచిన సంఘానికి గుర్తింపు పత్రం ఇచ్చి, వెంటనే స్ట్రక్చర్ సమావేశాలకు ఆహ్వానించాలని, లేనిపక్షంలో అన్ని యూనియన్లను సమానంగా గుర్తిస్తూ, సమావేశాలు నిర్వహించి, తద్వారా కార్మిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారానికై సంతకాల సేకరణ అనంతరం ఏరియా జిఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించబోతున్నామని, ఈ కార్యక్రమంలో కార్మికులందరూ పాల్గొని, విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గని అసిస్టెంట్ పిట్ కార్యదర్శి డి సురేష్, యూనియన్ నాయకులు శివ తదితరులు పాల్గొన్నారు.

## టిబిజికెఎస్ ఆధ్వర్యంలో సింగరేణి అధికారులకు సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

సింగరేణి ఏరియాలోని కేకే 5 గని మేనేజర్ గా విధులు నిర్వహించి, బదిలీపై వెళ్తున్న గని మేనేజర్ అల్లావుద్దీన్ ను, అదేవిధంగా గని నూతన మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించిన గని మేనేజర్ ప్రదీప్ ను మంగళవారం గని పై నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం(టిబిజికెఎస్) ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు జే రవీందర్, కేంద్ర కమిటీ డిప్యూటీ కార్యదర్శి ఓ రాజశేఖర్, నాయకులు బొడ్డు మల్లేష్, రాజేందర్, రవి యాదవ్, శివ నాయక్, పెండం కృష్ణ సాయి, తోట శ్రీనివాస్, కొప్పు శ్రీనివాస్, మొగిలి, బియ్యాల ప్రశాంత్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

### అడిషనల్ పిడి శిరీష



టైమ్స్ ఆఫ్ వార్త-మోతె

కోదాడ మోతె అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అడిషనల్ పి డి శిరీష అన్నారు మంగళ వారం యం పి డి ఓ కార్యాలయం ఎదుట జరిగిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు పై గడిసిన ఏడాది క్రితం మండలం లోని సుమారు 29 గ్రామ పంచాయితీ లు 10 ఆవాస గ్రామాలలో జరిగిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు పై ప్రజా వేదిక నిర్వహించడం జరిగింది పనులు చేపట్టిన తీరు కూలీలకు కల్పించిన పని దినాలు మెటీరియల్ ఖర్చులు వంటి అంశాలను పరిగణం లోకి తీసుకొని గ్రామాల వారీగా చర్చినట్లు తెలిపారు ప్రతి గ్రామం లో ఫీల్డ్ అసిస్టెంట్ లు పంచాయితీ కార్యదర్శి లు చేసిన తప్పిదాలను వెలికి తీసినట్లు చెప్పారు టెక్నికల్ అసిస్టెంట్ లు కొలతలు తేడాలు చేయడం తో పని చేసిన కులిలకు సరిగ్గా డబ్బులు రాలేదని ఆయా గ్రామ సభలలో రాత పూర్వకంగా ఇవ్వటం జరిగిందని ప్రజా వేదిక దృష్టికి తెచ్చినట్లు తెలిపారు మండల ఉపాధి హామీ సిబ్బందికి సుమారు 3 లక్షల87 వేల 255 రెండు వందల యాభై ఐదు రూపాయలు రికవరీ చేయాలని ఆదేశించినట్లు తెలిపారు రాష్ట్ర స్థాయి అధికారులకు మరో 4 లక్షల 50 వేల మేరకు రికవరికి రాసినట్లు చెప్పారు తెలిసి చేస్తే తప్పు గాను తెలియ జరిగే పరిణామాలకు ఇక మీదట ఉపేక్షించేది లేదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో యం పి డి ఓ ఆంజనేయులు .యస్ అర్ పి సాంబ శివ చారి .యస్ టి యం నరేందర్ .డి అర్ పి లు జి రాజు అర్ శ్రీనివాస్ కె వాసు ఆయా టి ఏ లు రాము సురేష్ గ్రామాల కార్యదర్శి లు కల్పన కవిత సురేష్ రేణుకా ఫీల్డ్ అసిస్టెంట్ లు లక్ష్మయ్య శ్రీనివాస్ శ్యామ్ లింగయ్య మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మనో వికాస్ పాఠశాలలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

పట్టణంలోని మనోవికాస్ పాఠశాలలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం మాజీ రాష్ట్ర కార్యదర్శి మహంత్ అర్జున్ కుమార్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ 80వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మనోవికాస్ పాఠశాల విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి, మిఠాయిలు, పండ్లు పంచి పెట్టారు. అనంతరం మహంత్ అర్జున్ కుమార్ మాట్లాడుతూ, దేశ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దార్శనికత, నాయకత్వాన్ని గుర్తుంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దేశ అభివృద్ధిలో వ్యవసాయం, రైతుల ప్రాముఖ్యతను రాజీవ్ గాంధీ గుర్తించి, వ్యవసాయ ఉత్పత్తిని పెంచడానికి, రైతుల జీవనోపాధి మెరుగుపరచడానికి జాతీయ వ్యవసాయ విధానం వంటివి రైతులకు మద్దతు ఇచ్చే విధానాలను ఆయన అమలు చేశాడని గుర్తు చేశారు. రాజీవ్ గాంధీ వారసత్వాన్ని గౌరవిస్తూ, రైతుల సంక్షేమానికి పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. మార్కెట్లు, సాంకేతికతను, క్రెడిట్ లకు మెరుగైన ప్రాప్యతతో మరింత స్థిరమైన, లాభదాకమైన వ్యవసాయ రంగాన్ని సృష్టించే దిశగా పనిచేయాలని కోరారు. రాజీవ్ గాంధీ కలలు కన్న విధంగా వ్యవసాయంలో దేశాన్ని ప్రపంచ అగ్రగామిగా మార్చేందుకు, దేశానికి ఉజ్వల భవిష్యత్తును నిర్మించేందుకు కృషి చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బేల వేణుగోపాల్ రావు, ఎండి సజ్జు, యువజన నాయకులు ఓరుగంటి సురేందర్, శ్రీరామోజు సాయి తేజ, శ్రీనివాస్, మోహన్, ప్రకాష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# తన పేరు చెప్పి దందాలు చేస్తే సహించేది లేదు



### అక్రమ దందాలు చేస్తే చట్టపరమైన చర్యలు

### అధికారులు చట్టప్రకారం విధులు నిర్వహించాలి

### చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

తన పేరు చెప్పుకొని ఎవరైనా భూ దందాలు, అక్రమ దందాలు చేస్తే సహించేది లేదని, చట్ట ప్రకారం ప్రభుత్వ అధికారుల తమ విధులు నిర్వహించాలని, అక్రమ దందాలు చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. పట్టణంలోని సిఇఆర్ క్లబ్లో మంగళవారం ఆయన మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు తో కలిసి మందమర్రి అర్బన్, క్యాతనపల్లి అర్బన్, మందమర్రి రూరల్ కు చెందిన 136 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతుందని, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు హామీలను నెరవేర్చడం జరిగిందని, అదేవిధంగా రైతులకు ఇచ్చిన హామీ మేరకు రైతులకు రుణమాఫీ చేశామని తెలిపారు. పట్టణ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని, మున్సిపాలిటీ పరిధిలో డ్రైనేజ్ సమస్యలు ఉన్నాయని తన దృష్టికి రావడంతో రెండు కోట్ల నిధులు మంజూరు చేయించానన్నారు. అదేవిధంగా రోడ్లకు 80 లక్షలతో అభివృద్ధి పనులు ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదించి, అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లులు అందేలా కృషి చేస్తానని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో మంచినీటి ఇబ్బందులు ఉండవద్దని, ఏమైనా నిధులు అవసరం ఉంటే వెంటనే కేటాయిస్తానని పట్టణ మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. అనంతరం పట్టణ మున్సిపాలిటీకి 20 లక్షలు విలువ గల రెండు ట్రాక్టర్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల తహాశీల్దార్ సతీష్, పట్టణ మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# జనరల్ న్యూస్
# GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

బుధవారం,
21-08-2024




## విజయ్ కుటుంబాన్ని పరామర్శించిన టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా,రాష్ట్రనాయకులు..



టైమ్స్ ఆఫ్ వార్త-మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

టియుడబ్ల్యూజే (ఐజేయు) కొత్తగూడ మండల ఉపాధ్యక్షులు, జర్నలిస్ట్ గోగు విజయ్ కుమార్ కుటుంబాన్ని టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపెల్లి శ్రీహరి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గంధసిరి రవి, జిల్లాఉపాధ్యక్షులు ముక్తవరపు సత్యనారాయణ, కోర్నె పాపయ్య, గూడూరు మండల అద్యక్షులు యాకాంబ్రం పరామర్శించారు. ఇటీవల విజయ్ కుమార్ తండ్రి అనారోగ్యంతో మృతి చెందగా టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లానాయకత్వం విజయ్ కుమార్ కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢసానుభూతిని కుటుంబ సభ్యులకు తెలిపారు. ఈ సందర్భంగా కొత్తగూడ మండల కమిటీ విజయ్ కుటుంబానికి ఒక క్వింటా బియ్యాన్ని, జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ చేతుల మీదుగా అందించారు. టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ విజయకుమార్ కుటుంబానికి రూ.2వేల ఆర్థికసహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే(ఐజేయు) కొత్తగూడ మండలఅధ్యక్షులు ఎస్ కె సల్మాన్ పాషా ,గూడూరు మండలఅధ్యక్షులు యాకాంబ్రం, గంగారం మండల అధ్యక్షులు బుర్కా యాదగిరి, జిల్లా కార్యవర్గ సభ్యులు పాలడుగు శ్రీధర్, జంగల వినయ్ కుమార్ జిల్లా నాయకులు శెట్టి పరశురాములు, మహమ్మద్ అజ్మీర్, మండల ఉపాధ్యక్షులు దేశ వెంకన్న, ప్రచార కార్యదర్శులు ఈక నరేష్, తీగల ప్రేమ్ సాగర్, గంగిశెట్టి రాకేష్ వర్మ, శ్రీహరి, కోశాధికారి భైరబోయిన అశోక్, ముఖ్య సలహాదారులు బొజ్జ సునీల్, తాటి సుదర్శన్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రెడ్యా నాయక్ పుట్టినరోజు వేడుకలు...



టైమ్స్ ఆఫ్ వార్త-మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు దుండి మురళి మరియు సోషల్ మీడియా అధ్యక్షులు బాదవత్ సురేష్ ఆధ్వర్యంలో మాజీ డోర్నకల్ ఎమ్మెల్యే డి.ఎస్.రెడ్యానాయక్ జన్మదిన వేడుకలు మంగళవారం మండల కేంద్రంలోని దాశరధి సెంటర్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు డి.ఎస్. రాంసింగ్, సీనియర్ నాయకులు వల్లూరి వెంకటరెడ్డి, రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ సంకినేని మంగపతి రావు, ప్రధాన కార్యదర్శి కరే ధార సింగ్ పాల్గొని కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో రెడ్యా నాయక్ చేసిన పలు అభివృద్ధి పనులను గుర్తు చేశారు డోర్నకల్ నియోజకవర్గంలో రెడ్యా నాయక్ చేసిన అభివృద్ధి పనులతోనే ప్రతి గ్రామం అభివృద్ధి చెందిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మన్నె చెన్నయ్య, బంటు ఉపేందర్, పిల్లి శ్రీరాములు, మాజీ సర్పంచ్ కొమ్ము మల్లయ్య, మండల నాయకులు భర్త పురం కొమురెల్లి, గంధసిరి వెంకన్న, చెక్కల శ్రీను, మూల శ్రీనివాసరెడ్డి, శంకర్, యాకి, గంగరాజు, సత్యం, మునిగేటి యాకుబ్, అంజి, జోసెఫ్, ఇస్మాయిల్ పాషా, 10 గ్రామాల యూత్ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణకై ఫాగింగ్ చేపట్టాలి





టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

సింగరేణి యాజమాన్యం గతంలో కార్మిక కాలనీలలో దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టే వారిని, ఇటీవల కాలంలో చేపట్టడం లేదని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) ఏరియా అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి, ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్ లు మంగళవారం ప్రకటనలో ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వర్షాకాలం దృష్ట్యా కార్మిక కాలనీలలో దోమలు ఎక్కువగా పెరగడం వలన కార్మికులు, వారి కుటుంబాలు టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ, విష జ్వరాలు, అంటూ వ్యాధుల బారిన పడి, ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దోమల నివారణకై కార్మిక కాలనీలో ఫాగింగ్ చేపట్టాలని, డ్రైనేజీ కాలువలు, పారిశుద్ధ్య వ్యవస్థను మెరుగుపరిచేందుకు బ్లీచింగ్ పౌడర్ చల్లాలని డిమాండ్ చేశారు. సంబంధిత అధికారులు స్పందించి, వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. సింగరేణి యాజమాన్యం కేవలం ఉత్పత్తి పైనే కాకుండా కార్మిక కాలనీలలో ఇబ్బందులు రాకుండా శానిటైజేషన్ చేయడం, కార్మిక కాలనీలకు సరఫరా చేసే మంచినీటిని ఫిల్టర్ చేసే ఫిల్టర్ బెడ్ లలో సమయానికి ఇసుకను మార్చడం వంటి సంక్షేమ చర్యలు చేపట్టాలని కోరారు. గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో గెలిచిన సంఘం గుర్తింపు పత్రం తీసుకొని ఉంటే, ఇలాంటి విషయాలపై యాజమాన్యంతో చర్చలు జరిపేవారు అని, వారు గుర్తింపు పత్రం తీసుకోకపోవడంతో కార్మికులే కాకుండా కార్మిక కుటుంబాలు సైతం ఇబ్బందులు పడుతున్నాయని, సింగరేణిలో ఎన్నికలు జరిగిన కార్మికులకు, కార్మికుల కుటుంబాలకు మేలు జరగలేదని ఆరోపించారు. గెలిచిన సంఘాలు కాల పరిమితికై పట్టింపులకు పోకుండా, గుర్తింపు పత్రం తీసుకొని, యాజమాన్యంతో సమస్యలపై చర్చించి, వాటి పరిష్కరించాలని సూచించారు.

## రాంనగర్ లో బైక్ ను ఢీకొట్టిన కారు: విద్యార్థి మృతి

**హైదరాబాద్:** బైక్ ను కారు ఢీకొట్టడంతో హొటల్ మేనేజ్మెంట్ విద్యార్థి మృతి చెందిన సంఘటన హైదరాబాద్ లోని రాంనగర్ లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బిహార్ రాష్ట్రానికి చెందిన నిఖిల్ కుమార్ (22) రాంనగర్ లోని పయనీర్ హొటల్ మేనేజ్మెంట్ కాలేజీలో ఫైనలియర్ చదువుతున్నాడు. రాంనగర్ చౌరస్తా నుంచి విఎస్టి వెళ్లే రోడ్డులో ఎదురుగా వేగంగా వచ్చిన పల్సర్ బైక్ ను స్విఫ్ట్ డిజైర్ కారు ఢీకొట్టడంతో నిఖిల్ కుమార్ ఘటనా స్థలంలోనే చనిపోయాడు. స్థానికుల సమాచారం మేరకు చిక్కడపల్లి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు.

## అదనపు తరగతి గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త -బాన్సువాడ



బాన్సువాడ పట్టణంలో 69 లక్షలతో జెడ్పి హైస్కూల్ (బాలికలు), 39 లక్షలతో జెడ్పి హైస్కూల్(బాలురు) పాఠశాలలో నిర్మించిన అదనపు తరగతి గదులను మంగళవారం నాడు ప్రారంభించి, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సెలబ్రేషన్ ఆఫ్ సక్సెస్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ శాసన సభ సభాపతి, మాజీ మంత్రి, బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర అగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ.. బాన్సువాడ నియోజకవర్గం పరిధిలో విద్య అభివృద్ధి కోసం వందల కోట్ల రూపాయలను మంజూరు చేశాను. దానం చేసే కొద్ది తరిగిపోయేది డబ్బు, ఆస్తి అంతస్తులు, ఎంత దానం చేస్తే అంత పెరిగేది విద్య ఒక్కటే నని తెలిపారు. ఆడబిడ్డల మొహంలో చిరునవ్వు చూసినప్పుడే సమాజం సంతోషంగా ఉందని తెలుస్తుందని ఆ సంతోషం కొరకు ఆడ బిడ్డలకు కావల్సిన మౌలిక సదుపాయల్ని, చదువును, ఉద్యోగ అవకాశాలను ఆడబిడ్డ లకు కల్పించాలని తెలిపారు. 1997 సంవత్సరం లో తొలిసారి బాన్సువాడ నియోజకవర్గంలో బాలికల గురుకుల పాఠశాలను మంజూరు చేయించగలిగాను. తరువాత సుమారు మూడు సంవత్స రాలకు వెలుగు పథకం క్రింద మరికొన్ని పాఠశాలలను మంజూరు చేసానని తెలిపారుఇప్పటివరకు నియోజకవర్గం పరిధిలో పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ, రెసిడెన్షియల్ స్కూల్స్, మోడల్ పాఠశాలలు, గురుకుల పాఠశాలలను అన్నింటినీ కలుపుకొని ఈ మధ్య కాలంలో సుమారు 300 భవనాలను మంజూరు చేసాను అందుకోసం కొన్ని వందల కోట్ల రూపాయలను కేటాయించాను. ఈ ప్రపంచంలో విద్య అనేది చాలా విలువైన ఆయుధం మరియు వెలకట్ట లేనిది. విద్య కోసం ఖర్చు చేసిన ఏ ఒక్క రూపాయి వృధాగా పోదు. విద్యకోసం ఖర్చు చేసిన ప్రతి రుపాయి తెలివిని, నాలెడ్జి జనరేట్ చేస్తుంది. చదువుకున్న వారు వారి కాళ్ళ పైన వారు నిలబడడమే కాకుండా తనతో పాటు మరికొందరికి సరైన దారిని చూపెడతారు. గుర్రంకు దప్పిక అవుతే నీళ్ళు చూపించాల్సిన బాధ్యత మనది.. ఆ నీటిని తాగడం తాగకపోవడం దాని ఇష్టమని అదేవిధంగా విద్య అవకాశాలను, చదువుకోడానికి కావాల్సిన సదుపాయాలను కల్పించడం మన బాధ్యత... చదువును చెప్పడం ఉపాధ్యాయుల వంతు ఆ అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం విద్యార్థుల వంతు. మనకు జన్మనిచ్చే వాళ్ళు తల్లిదండ్రులు అయితే విద్య బుద్ధులు నేర్పించేది ఉపాధ్యయులు. ఈ లోకంలో తల్లిదండ్రుల తరువాత అత్యంత గౌరవింపబడి, పూజింప దగిన వృత్తి ఉపాధ్యాయ వృత్తి మాత్రమే. గుడిలో దేవుడికి పూజించి నట్లు పాఠశాలల్లో ఉపాధ్యాయ లను భక్తి శ్రద్ధలతో పూజించాలి. ఉర్దూ మీడియంలో పాఠశాలతో పాటు, జూనియర్ కళాశాల, మరియు డిగ్రీ కళాశాల లను కూడా ఏర్పాటు చేసాము. ఉన్నత స్థాయిలో ఉన్న ప్రతి ఒక్కరూ వారు నేర్చుకున్న విద్యనే వారిని ఈస్థాయిలో నిలబెట్టింది. బాన్సువాడ నియోజకవర్గం పరిధిలో ఉన్న బాల బాలికలు ప్రతి ఒక్కరూ మంచి విద్య ను అభ్యసించి ఉన్నత స్థాయిలో ఉండాలి. మన దగ్గర ఉన్న ఎస్ ఆర్ ఎన్ కె డిగ్రీ కళాశాల తెలంగాణ రాష్ట్రానికే తలమానికం, ఇప్పటివరకు అందులో పట్టబధ్రులైన వారిలో 85 శాతం విద్యార్థులు ఉన్నత స్థాయిలో ప్రభుత్వ ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మన నియోజకవర్గంలో ఉన్నత విద్యను అభ్యసించడానికి అన్ని రకాల కళాశాలను ఏర్పాటుచేసి అవకాశాలను నేను కల్పించాను, ఆ అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం మీవంతు.. మీరందరూ మంచిగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. మన దేశంలో నీటి వనరులు, భూగర్భ వనరులు, ఆర్థిక వనరులు, అన్ని రకాల వనరులు అందుబాటులో ఉన్నాయని కానీ మానవ వనరులు కొరత ఉంది. భారత దేశం ఎప్పుడు పెద దేశం కాదు, చాల ధనిక దేశం....ప్రక్కన ఉన్న చైనా అగ్రదేశం గా ఎదగడానికి వారి కఠిన శ్రమ, మానవ వనరులు అందుబాటులో ఉన్నారని, అందువల్ల ఉత్పత్తి పెరుగుతుందని తెలిపారు. మన దేశంలో లోటు గా ఉన్న మానవ వనరుల కొరత యువతరం, మీరందరూ ఉన్నత విద్యలను అభ్యసించి ఆ లోటును తగ్గించలి. మన దేశంలో నీటి వనరులు, భూగర్భ వనరులు, ఆర్థిక వనరులు, అన్ని రకాల వనరులు అందుబాటులో ఉన్నాయని కానీ మానవ వనరులు కొరత ఉంది. భారత దేశం ఎప్పుడు పెద దేశం కాదు, చాల ధనిక దేశం....ప్రక్కన ఉన్న చైనా అగ్రదేశం గా ఎదగడానికి వారి కఠిన శ్రమ, మానవ వనరులు అందుబాటులో ఉన్నారని, అందువల్ల ఉత్పత్తిపెరుగుతుందని తెలిపారు. మన దేశంలో లోటు గా ఉన్న మానవ వనరుల కొరత యువతరం, మీరందరూ ఉన్నత విద్యలను అభ్యసించి ఆ లోటును తగ్గించలి. ఈ కార్యక్రమంలో బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ జంగం గంగాధర్, బాన్సువాడ ఆర్డిఓ రమేష్ రాథోడ్, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, సంబంధిత, అధికారులు, పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ 80వ జయంతి వేడుకలు



### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, పట్టణ అధ్యక్షులు కనుకల కిష్టయ్య ఆధ్వర్యంలో

టైమ్స్ ఆఫ్ వార్త-వలిగొండ ఆగస్టు 20

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో ఘనంగా స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ గారి జయంతి వేడుకలు. మండల పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించినారు. మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి. పట్టణ అధ్యక్షులు కనకాల కిష్టయ్య వారి ఆధ్వర్యంలో 80వ జయంతి వేడుకలు నిర్వహించి రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి కొబ్బరికాయ కొట్టి వారు మాట్లాడుతూ దేశం కోసం. ప్రాణాలు అర్పించిన అవిశ్రాంత వీరుడు. నిరుపేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు. భారత మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ సేవలను గురించి మాట్లాడినారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు పబ్బు ఉపేందర్ గౌడ్ బెలీదే నాగేశ్వర్ మండల నాయకులు సహదేవ్. యుగేందర్ రెడ్డి. ఈతాప రాములు ధనంజయ గౌడు సోమేశ్ యూతు అధ్యక్షులు బత్తిని నాగేష్ గౌడ్. రేఖల ప్రభాకర్ .దయ్యాల శ్రీశైలం ఎమ్మె లింగస్వామి. రవి బాల నరసింహ రేసు బుచ్చిరెడ్డి కొమురయ్య. బాల నరసింహ పాల్గొన్నారు.


## ఎంపీ సురేష్ షెట్కర్, మాజీ ఎమ్మెల్యే రవీందర్ రెడ్డిలను కలిసిన బొర్లం కాంగ్రెస్ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త -బాన్సువాడ

జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్, బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎక్స్ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి లను మంగళవారం నాడు హైదరాబాద్ ఎంపీ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శ్రావణమాసం చివరి జాతర ఉత్సవాలకు హాజరు కావాలని పెద్ద పట్లోళ్ల శ్రావణి దేవేందర్ రెడ్డి ఎక్స్ ఎంపీటీసీ బోర్లం ఆహ్వానించడం జరిగింది .ఎంపీ సానుకూలంగా స్పందిస్తూ ఆది బసవేశ్వరుడు చాలా పవిత్రమైన దేవుడని, నమ్ముకున్న భక్తులకు కొంగు బంగారమని ,నేను గతంలో ఎంపీగా ఉన్నప్పుడు బోర్లం బసవేశ్వరుని సేవలో పలుమార్లు తరించానని ,గతంలో అభివృద్ధి కార్యక్రమాలు కూడా చేయడం జరిగిందని శ్రీ సద్గురు సోమలింగ శివాచార్య మహారాజ్ మఠాధిపతి ఆధ్వర్యంలో 26 తారీకు నాడు జరిగే ఉత్సవాలకు ఏనుగు రవీందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఎక్స్ ఎమ్మెల్యే, నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజవ్ రెడ్డి తో కలిసి ఉత్సవాలలో పాల్గొంటానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద పట్లోళ్ల దేవేందర్ రెడ్డి ఉద్యమ ఫోరం డివిజన్ ప్రధాన సలహాదారు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జనార్ధన్ రెడ్డి, మన్నే గంగారం, గుజ్జరి రంజిత్ కుమార్, సెంట్రింగ్ సాయిలు, బొప్పని శ్రీను, సయ్యద్ అహ్మద్, సయ్యద్ మంజూర్, తదితరులు, పాల్గొన్నారు.

## రుణమాఫీ రైతుల కోసం బిజెపి ఆధ్వర్యంలో బాన్సువాడలో రచ్చబండ మహోత్సవం



టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ

భారతీయ జనతా పార్టీ బాన్సువాడ శాఖ ఆధ్వర్యంలో రుణమాఫీ కానీ రైతుల కోసం మంగళవారం నాడు రచ్చబండ మహోత్సవం నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఎండల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో పెట్టిన విధంగా 2 లక్షల వరకు ఉన్న ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ చేయాలి అదేవిధంగా రైతు భరోసా ఎకరానికి 15000 చొప్పున రైతుకు మరియు కౌలు రైతుకి ఇవ్వాలి ,వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12000 రూపాయలు ఇవ్వాలి, రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి రైతుల రుణమాఫీ కావాలంటే సుమారుగా 40 వేల కోట్లు కావాలి, కానీ రాష్ట్ర ప్రభుత్వం వనం 17వేళ్ళ కోట్లు మాత్రమే రుణమాఫీ చేసింది. దీనివలన సుమారుగా 60 శాతం మంది రైతులకు రుణమాఫీ వర్తించడం లేదు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఎలక్షన్ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా రైతు ప్రతిపాదికన తీసుకొని ప్రతి ఒక రైతుకు రుణమాఫీ చేయాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి, గంగారెడ్డి అసెంబ్లీ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్, ఓబీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి మక్కయ్య, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి చందూరి హన్మాండ్లు, కొనాల గంగారెడ్డి ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ గౌడ్ మండలాల అధ్యక్షులు శివ ప్రసాద్,సాయికిరణ్,సాయిబాబా, శంకర్, ప్రకాష్ పటేల్, సున్నం సాయిలు, పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ప్రొ.కోదండరాంను కలిసి సన్మానించిన తెలంగాణ మలిదశ ఉద్యమ పోరం బాన్సువాడ ప్రతినిధులు



టైమ్స్ ఆఫ్ వార్త -బాన్సువాడ

తెలంగాణ జన సమితి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జేఏసీ రథసారథి ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం సార్ ను మంగళవారం నాడు హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల, జ్ఞాపికా,శాలువతో ఘనంగా సన్మానించి అభినందనలు, శుభాకాంక్షలు, తెలిపిన మలిదశ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నియోజకవర్గం ప్రతినిధులు. ఈ కార్యక్రమంలో మలిదశ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ప్రతినిధులు గంగాధర్ దేశాయ్, ఉడుత గంగాధర్, గంజివర్ చందు, దండు విజయకుమార్, భీమ్లా నాయక్, భాస్కర్ గౌడ్, కొల్లూరు సాయిలు, గంగారం, పండరి ,శ్రీనివాస్, తదితరులు, పాల్గొన్నారు.

## రాఖీ పౌర్ణమి నాడు రికార్డు స్థాయిలో ప్రయాణికులు

హైదరాబాద్: రాఖీ పౌర్ణమి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టిజిఎస్ఆర్టిసి) రికార్డు స్థాయిలో 63.86 లక్షల మందిని క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేసిందని రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మహాలక్ష్మి- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని గతంలో ఎన్నడూ లేని విధంగా ఒక్కరోజులో 41.74 లక్షల మంది మహిళలు వినియోగించారని వెల్లడించారు. 21.12 లక్షల మంది నగదు చెల్లించి బస్సుల్లో ప్రయాణం చేశారని పేర్కొన్నారు. రాఖీ పర్వదినం రోజున రికార్డు స్థాయిలో రూ.32 కోట్ల రాబడి ఆర్టిసికి వచ్చిందన్నారు. అందులో మహాలక్ష్మి పథకం ద్వారా రూ.17 కోట్లు, నగదు చెల్లింపు టికెట్ల ద్వారా రూ.15 కోట్ల వరకు వచ్చిందని తెలిపారు. ఆర్టిసి చరిత్రలో ఒక్కరోజులో ఇంత మొత్తంలో ఆదాయం ఎప్పుడు రాలేదన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
21-08-2024


## రవి మృతి పార్టీకి తీరని లోటు

**సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్**



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

రాఘవాపురం గ్రామానికి చెందిన ఏఐవైఎఫ్ నాయకులు సిమ్మనర్తి రవి (32) మంగళవారం అనారోగ్యంతో మృతిచెందాడు. రవి మరణవార్త తెలుసుకున్న సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ రాఘవాపురం చేరుకొని రవి మృతదేహంపై సీపీఐ పార్టీ జెండా కప్పి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోటు ప్రసాద్ మాట్లాడుతూ నిత్యం ప్రజాసమస్యలపై పార్టీ చేపట్టే కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవాడన్నాడా రవి మృతి పార్టీకి తీరని లోటన్నారు. రవి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. నివాళులర్పించిన వారిలో పార్టీ రాష్ట్రసమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు రావి శివరామకృష్ణ మండల కార్యదర్శి పావులూరి మల్లిఖార్జునరావు, జిల్లా సమితి సభ్యులు కూచిపుడి రవి, జిల్లా నాయకులు అబ్బూరి మహేష్, నాయకులు కొల్లి సీతయ్య, దొబ్బల వెంగళరావు, సింగారపు సత్యనారాయణ, కంపా అమరయ్య, వెంకన్న పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి మహిళల ఫుట్బాల్ రన్నర్‌గా మెదక్ జిల్లా జట్టు ఎంపిక

**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉమ్మడి మెదక్ జిల్లా జట్టును జిల్లా తెలంగాణ ఫుట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 16 నుండి 20వ తేదీ వరకు నిజాంబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయి మహిళల ఫుట్బాల్ ఛాంపియన్షిప్ లో రన్నరపుగా నిలిచిన ఉమ్మడి మెదక్ జిల్లా జట్టును జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తన చాంబర్లో క్రీడాకారులను,వీరితోపాటు జాతీయస్థాయిలో జూనియర్ ఫుట్బాల్ విభాగంలో బంగారు పథకం సాధించిన అంకిత్ ను అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ఎంతో ప్రాధాన్యం కల్పిస్తుంది అన్నారు .మెద క్ లోని ఇందిరాగాంధీ స్టేడియం మరమ్మత్తులను ఇప్పటికే పూర్తి చేసి ఫుట్బాల్ క్రీడా మైదానాన్ని క్రీడాకారులకు అందుబాటులో తీసుకొచ్చామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జాతీయస్థాయిలో రాణించాలన్నారు. ఈ మధ్యనే క్రీడాకారుల అభ్యర్థుల మేరకు ఫుట్బాల్ మైదానం లెవలింగ్ చేయిస్తున్నట్లు వివరించారు. ఉమ్మడి మెదక్ జిల్లా నుండి క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న నగేష్ సంయుక్త కార్యదర్శి, శిక్షకులు ప్రకాష్, భాగ్యమ్మ, వినయ్ , బాణి మరియు ఫుట్బాల్ అకాడమీ సభ్యులందరినీ కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు.

# భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండండి

**రాబోయే 5 రోజుల పాటు భారీ వర్షాలూ**

**ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రుటిని పక్కడ్బందీ గా నిర్వహించాలి.**

**పెండింగ్ ధరణి దరఖాస్తుల స్క్రూటినీ పూర్తి చేయాలి.**

**నూతన ఆర్ఓఆర్ చట్టం ముసాయిదా బిల్లు పై జిల్లాస్థాయిలో వర్క్ షాప్ నిర్వహణ.**

**ఎల్ .ఆర్.ఎస్, భారీ వర్షాలు, ధరణి , ఆర్ఓఆర్ చట్టం పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రెవెన్యూ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.**

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి**

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్






రాబోయే ఐదు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని,లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని,నీటి వనరుల నిర్వహణ సమర్థవంతంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం ఖమ్మం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుంచి రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి,ఇతర ఉన్నతాది కారులతో కలిసి ఎల్.ఆర్.ఎస్, భారీ వర్షాలు, ధరణి, ఆర్.ఓ.ఆర్. చట్టం పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు తో కలిసి ఈ విడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎల్.ఆర్.ఎస్. కు సంబంధించి దాదాపు 20 లక్షలకు పైగా దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వీటి స్క్రూటినీ నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం త్వరితగతిన పూర్తి చేసేలా జిల్లా కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ చూపించి సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. సిబ్బంది కొరత ఉన్నచోట అవసరమైతే తాత్కాలిక ప్రాతిపదికన అదనపు సిబ్బందిని నియమించుకొని పనులు పూర్తిచేయాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులలో అవసరమైన సమాచారాన్ని క్షేత్రస్థాయిలో పర్య షిప్ టించి వివరాలను సేకరించాలని, జిల్లాలో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రకారం అవసరమైన బృందాలను ఏర్పాటు చేసి వారు వివరాలు సేకరించి యాప్ లో నమోదు చేసేలా చూడాలని మంత్రి పేర్కొన్నారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను సర్వే నెంబర్ల వారీగా సంబంధిత రెవెన్యూ గ్రామం/మున్సిపాలిటీ లలో బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన చేసి జిపిఎస్ ద్వారా సదరు భూమి కో ఆర్డినేట్స్ పక్కాగా నమోదు చేస్తారని, అదే సమయంలో ఈ భూములు నీటి వనరుల బఫర్ జోన్, నాలా, చెరువులు, హెరిటేజ్ బిల్డింగ్, డిఫెన్స్ ల్యాండ్ పరిధిలోవి కావని ధ్రువీకరించాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ 3 నెలలో పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియ ద్వారా ఎక్కడ ప్రభుత్వ భూమికి నష్టం కలగవద్దని, అదే విధంగా నీటి వనరులు, కాలువలు చెరువుల ఆక్రమణలకు పాల్పడవద్దని అధికారులకు సూచించారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రుటిని కట్టుదిట్టంగా సకాలంలో పూర్తి చేయాలని, అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించాలని మంత్రి సూచించారు. ధరణి పోర్టల్ లో పెండింగ్ ఉన్న దరఖాస్తుల స్క్రుటిని పూర్తి చేసి పరిష్కరించాలని, తిరస్కరించే దరఖాస్తులకు సదరు కారణాలు తెలియజేయాలని అన్నారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నూతన ఆర్ఓఆర్ చట్టం ముసాయిదా బిల్లు ప్రతిపాదించిందని, దీని పై జిల్లా లలో ఆగస్టు 23, 24వ తేదీలలో వర్క్ షాప్ నిర్వహించి, ముసాయిదా బిల్లులో చేయాల్సిన మార్పులు, మెరుగైన సూచనలు ఏవైనా ఉంటే ఫీడ్ బ్యాక్ రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి అందజేయాలని మంత్రి సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్, మున్సిపల్ కమిషనర్, జానకిరామ్ సాగర్, తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ కాజా మొహినిద్దీన్,పి ఆర్ నర సింహులు,జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ సంబంధిత కలెక్టరేట్ ధరణి సెక్షన్స్ సూపరిండెంట్ , కలెక్టరేట్ ఏవో యూనస్,సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ 2లక్షల రుణమాఫీ అమలు చేయాలి





టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని


రైతులందరికీ రెండు లక్షల లోపు పంట రుణాలను మాఫీ చేయాలని వందలాది రైతులు రాజకీయాలకు అతీతంగా నాగులంచ గ్రామీణ బ్యాంకు ముందు మూడు గంటలు పైగా ధర్నా నిర్వహించినారు . ఈ ధర్నాలో పాల్గొన్న రైతులు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అందరిని విందుకు పిలిచి వరుసల కూర్చోబెట్టి ,ఒకరికి వడ్డించి రొకరి కి ఖాళీ విస్తృవేసిందని ఇది దుర్మార్గమైన చర్యని తక్షణమే ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీని వారు ఇచ్చిన వాగ్దానం మేరకు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాను ఉద్దేశించి రైతు సంఘం నాయకులు కోలేటి నాగేశ్వరరావు,శిలివేరు సైదులు,కొండ గోపి,వంకాయలపాటి సత్యనారాయణ,మద్దినేని వెంకటేశ్వర్లు,నెల్లూరు రమేష్,తోటకూరి వెంకట నరసయ్య,సామినేని బాబురావు,కొల్లి బాబు, తాత శ్రీనివాస్ రావు లు మాట్లాడుతూ రైతు రుణమాఫీ 40 శాతం రైతులకు అయినదని , మిగిలిన 60 శాతం రైతులకు రుణమాఫీ కాలేదని వారు రుణమాఫీ అవుతుందో,కాదు అని మానసిక ఆందోళనకు గురి అవుతున్నారని అనేక సాకులు టెక్నికల్ విషయాలు చెప్పి రుణమాఫీ చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేయటం సరికాదని టెక్నికల్ విషయాలు సరిచేసి ఏ తేదీ వరకు అందరి రైతులకు పూర్తి రుణమాఫీ రెండు లక్షలు పూర్తి చేస్తారో తేదీని ప్రకటించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమైన రైతు భరోసా ఇవ్వలేదని రైతులకు ఇటు రుణమాఫీ కాక అటు రైతు భరోసా లేక పెట్టుబడి సీజన్లో అనేక ఇబ్బందులకు గురవుతున్నారు బ్యాంకులు రుణమాఫీ అయిన రైతులకు కూడా కొత్త అప్పులు ఇవ్వకుండా అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నాయని తక్షణమే ఈ సమస్యను కూడా పరిష్కరించాలన్నారు. ప్రభుత్వం రుణమాఫీ చేయకుండా కాలయాపన చేస్తే రైతులు రుణాల మాఫీ ప్రక్రియను ఆపటంగా రైతులు భావిస్తారని అందుకనే ప్రభుత్వం రైతులకు నమ్మకం కలిగించే విధంగా వివరించాలని ఈ సందర్భంగా కోరినారు. రైతులు మోసం చేయొద్దని అలా మోసం చేస్తే రైతుల నుండి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో నాగులవంచ,సీతంపేట,చిన్న మండవ ,తిమ్మినేని పాలెం,తిరుమలాపురం గ్రామ రైతులు అధిక సంఖ్యలో పాల్గొని తమ నిరసన తెలియజేశారు. ఈ ధర్నాకు అన్ని రకాల రాజకీయ పార్టీల నాయకులు తమ సంఘీభావం మద్దతు తెలియజేసినారు .

# ప్లాన్ ఆఫ్ యాక్షన్‌తో పని చేయాలి

**వినాయక చవితి పండుగను దృష్టిలో ఉంచుకొని పని చేయాలి**

**మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్



ప్రతి కేసులో ప్లాన్ ఆఫ్ యాక్షన్ తో పని చేయాలని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఆయన నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. పెండింగ్ లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే వినాయక పండుగకి తీసుకోవాల్సిన చర్యలపై సిబ్బందికి వివరించారు. జిల్లాలో తమ పోలీస్ స్టేషన్ పరిధిలో గల సమస్యాత్మక గ్రామాలను పోలీస్ అధికారులు సందర్శించాలని, ట్రబుల్ మాంగర్స్, తరచుగా తగాదాలకు, నేరాలకు పాల్పడేవారి పై నిఘా ఉంచాలని అన్నారు. పీస్ కమిటీ మీటింగ్ లు ఏర్పాటుచేసి మండపాల నిర్వాహకులతో మాట్లాడాలని అన్నారు. ఆదే విధంగా జిల్లాలో ఎక్కువగా నేరాలు జరిగే ప్రాంతాల్లో హాట్ స్పాట్ లను ఏర్పాటు చేసి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి క్రైమ్ మ్యాపింగ్ తయారు చేసి అక్కడ నేరాల నియంత్రణ కు తీసుకోవాల్సిన చర్యలను తెలిపారు. అలాగే గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ఏ విధంగా ఇన్వెస్టిగేషన్ చెయ్యాలని, ఏ ఏ అంశాలు కోడీకరించాలి తదితర అంశాల గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ ప్లాన్ ఆఫ్ యాక్షన్ తో పని చేసి జిల్లాకు మంచి పేరు తేవాలని అన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలన్నారు. లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా ఛేదించాలనీ, కేసుల ఛేదనలో అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగించాలనికోరారు. రిసెప్షన్, క్రైమ్ వర్టికల్, టెక్ టీమ్, స్టేషన్ రైటర్, కోర్టు డ్యూటీ ఆఫీసర్, తదితర వర్టికల్, విధులు నిర్వహించే అధికారులకు సిబ్బందికి పలు సూచనలు చేస్తూ వారి పనితనాన్ని మరింత మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. సైబర్ నేరాల నియంత్రణ, సీసీ కెమెరాల ఆవశ్యకతను ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ మహేందర్, తూప్రాన్ డీఎస్పీ వెంకట రెడ్డి, మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, సైబర్ క్రైమ్ డీఎస్పీ సుభాష్ చంద్ర బోస్, జిల్లా సీఐ లు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు

## పాతరపాడు సబ్ సెంటర్లో ఉచిత ఆరోగ్య శిబిరం



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

పాతరపాడు సబ్ సెంటర్లో రేపల్లెవాడ గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేయడమైనది చిరు వ్యాధులకు23మందికి చికిత్స చేసి వారికి ఉచిత మందులు ఇవ్వనైనది .ప్రజలకు ఆరోగ్య విద్య చేయనైనది పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం, ప్రతి మంగళవారం ,శుక్రవారం డ్రై డే నిర్వహించుకోవాలని సూచించనైనది. హెల్త్ సూపర్వైజర్ కృష్ణారావు ఆశాలు పద్మ ,దైవమా, నాగమణి పాల్గొన్నారు.

## ఆకస్మికంగా తనకి చేసిన డిఎంహెచ్వో వరికుటి



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

జిల్లా వైద్య. మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుబ్బారావు చింతకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ,మండలంలో పలు గ్రామాల్లో ఆకస్మికంగా తనకి చేసిన డిఎంహెచ్వో వరికుటి సుబ్బారావు. జ్వరాలతో ఇబ్బంది పడుతున్న వారికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. నేరడ ,కోమట్ల గూడెం,లచ్చగూడెం కలియతిరిగి గ్రామంలోజ్వర పీడితుల గురించి అడిగి తెలుసుకున్నారు చింతకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్య పరీక్షలు సక్రమమైన రీతిలో సేకరించగలరని సూచించినారు వార్డులో పేషెంట్ దగ్గరికి వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు తరువాత ఫార్మసీ రూములకు వెళ్లి తగిన మందులున్నాయా లేవా అని ఫార్మసిస్ట్ ని అడిగి తెలుసుకున్నారు మండల ప్రజలు ఎవరు కంగారు పడకుండా ఆరోగ్య కేంద్రానికి వచ్చి చూయించుకోవాలని,అన్ని వసతులు సూచించినారు. ఈ కార్యక్రమంలో పల్లె దవఖాన డాక్టర్లు వెంకటేశ్వరావు సోయల్ సైదులు మంగీలాల్ పాల్గొన్నారు..

## ఇన్స్ పైర్ మనక్ నామినేషన్లను వేగవంతం చేయాలి

**అన్ని యాజమాన్యాల లో 6 నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనవచ్చు.**

**జిల్లా విద్యాధికారి, రాధాకృష్ణ జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి తో కలిసి కలెక్టర్ కలెక్టరేట్లో ఇన్స్పైర్ మనక్ గోడపత్రికను ఆవిష్కరణ.**

**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్



ప్రతి ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల నుండి ఐదు నామినేషన్లను ఆన్లైన్లో సెప్టెంబర్ 15వ తేదీ లోపు అప్లోడ్ చేయాలని ఆ దిశగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా విద్యాధికారి రాధాకృష్ణ, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి తో కలిసి ఇన్స్పైర్ మనక్ గోడపత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ అర్హత గల అన్ని పాఠశాలల నుండి విద్యార్థుల నామినేషన్లను అప్లోడ్ చేసి జిల్లా ఎక్కువ మంది ఎంపిక అయ్యేటట్లు కృషి చేయాలన్నారు. దరఖాస్తు చేసుకునే విధానం.పాఠశాల స్థాయిలో ఐడియా కాంపిటీషన్ నిర్వహించి ఉత్తమమైన ఐదు ఆలోచనలను ఎంపిక చేసి ప్రతి పాఠశాల నుండి ఐదు నామినేషన్లను ఆన్లైన్లో అప్లోడ్ చేయాలన్నారు విద్యార్థి పూర్తి వివరాలు, బ్యాంక్ అకౌంట్ వివరాలు ఆధార్ నెంబర్ , విద్యార్థి ఫోటో ప్రాజెక్టు రైట్ అప్ ను అప్లోడ్ చేయాలన్నారు. తదుపరి నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ శాస్త్రవేత్తలు వీటిని పరిశీలించి అర్హత కలిగిన ప్రాజెక్టులకు 10000/-(పది వేల రూపాయలు) సంబంధిత విద్యార్థి బ్యాంకు ఖాతాకు బదిలీ చేస్తారని చెప్పారు. వీటిని ఉపయోగించి ప్రాజెక్టు జిల్లా స్థాయి ప్రదర్శనలో పాల్గొనాలని అన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

బుధవారం,
21-08-2024



## భారత్ బంద్ విజయవంతం చేయాలి



టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి నిజాంపేట్

మెదక్ జిల్లా నిజాంపేట మండలం ఆగస్టు21 బుధవారం జాతీయమాల మహానాడు ఆధ్వర్యంలో బంద్ తలపెట్టిన సందర్భంగా నిజాంపేట మాల మహానాడు ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాల మహానాడు మండల అధ్యక్షుడు బండారి చంద్రయ్య మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఆగస్టు 21న భారత్ బంద్ ప్రకటించడం జరిగిందని మాల సోదరులందరూ బంద్ లో పాల్గొనాలని కోరుచున్నామన్నారు. ఎస్సీ వర్గీకరణ ద్వారా మాలలకు నష్టం జరుగుతుందని, గతంలో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టు తీర్పు చెప్పిందని, బిజెపి ప్రభుత్వము మాలలకు అన్యాయం చేస్తుందన్నారు. ఇకనైనా మాల సోదరులారా ఏకంకండి కేంద్ర ప్రభుత్వం పై పోరాడుదాం. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దుబాసి సంజీవ్, మాల మహానాడు మండల కార్యదర్శి బ్యాగరీ చంద్రం, నిజాంపేట అంబేద్కర్ సంఘం అధ్యక్షులు టంకరి లక్ష్మణ్ బండారి ఎల్లయ్య, టంకరి నవీన్, బత్తుల శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

## జేఏసీ కమిటీ సన్మానం.



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

ఐ డి ఓ సి లో ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వరికుటి సుబ్బారావు ని ఖమ్మం జిల్లా జేఏసీ కమిటీ తరఫున మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను బహుకరించి శాల్వా తో సత్కరించడం జరిగింది.

## బీజేవైఎం రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా రాఘవ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



బీజేవైఎం రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్గా జిల్లాలోని బోనకల్ గ్రామానికి చెందిన యార్లగడ్డ రాఘవను ఎంపిక చేస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చేవెళ్ల మహేందర్ మంగళవారం నియామక ఉత్తర్వులను విడుదల చేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ రాఘవ మాట్లాడుతూ. మోడీ నాయకత్వంలో దేశ అభివృద్ధి ఎంతగానో జరిగిందని ఆయన నాయకత్వంలో నాలాంటి యువకులకు అవకాశం కల్పించటం ఆనందంగా ఉందన్నారు. బీజేవైఎం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర స్థాయిలో పదవి అప్పగించినందుకు జిల్లా అధ్యక్షులు గే ల్లా సత్యనారాయణ, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, బి జె వై ఎమ్ జిల్లా అధ్యక్షులు ఆనంతు ఉపేందర్ గౌడ్, మండల అధ్యక్షులు విరపనేని అప్పారావు, బి.జె పి మండల జనరల్ సెక్రెటరీ గంగుల నాగయ్య, జిల్లా నాయకులకు, రాష్ట్ర నాయకులకు మండల నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా నూతన కమిటీని ఎంపికలో బోనకల్ కు ఈ పదవి దక్కటం పట్ల బి జె పి నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# మాజీ సర్పంచ్ హత్య కేసులో మరో నలుగురు నిందితులు అరెస్ట్

### హత్య కోసం హైదరాబాద్ గ్యాంగ్‌కు రూ.30 లక్షల రూపాయల సుపారీ

### నిందితులపై గతంలో పదుల సంఖ్యలో కేసులు

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:



వరంగల్ జిల్లాలో సంచలనం సృష్టించిన బురహాన్ పల్లి మాజీ సర్పంచ్ సూదుల దేవేందర్ హత్య కేసులో పోలీసులు మరో నలుగురు నిందితులను అరెస్టు చేశారు. ఈ కేసులో ఇప్పటికే అరెస్టై ఖమ్మం జైలులో ఉన్న ఏ-1 నిందితుడు పల్లె మురళిని కలవడానికి నలుగురు నిందితులు వెళ్తుండగా పక్కా సమాచారం మేరకు రాయపర్తి గ్రామ శివారులోని హెచ్.పి. గోదామ్ సమీపంలో అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు ఏసీపీ అంబటి నర్సయ్య మంగళవారం వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ లో పత్రికా సమావేశం నిర్వహించారు. ఏసీపీ తెలిపిన వివరాల ప్రకారం.. సూదుల దేవేందర్ ను హత్య చేయడానికి పల్లె మల్లేష్, అతని కుమారుడు పల్లె మురళిలు హైదరాబాద్ కు చెందిన సుంకర ప్రసాద్, మార్నేని రాజు, కర్ణోల్ల కృష్ణయ్య, గోవింద్, చెన్న రాయుడుతో రూ.30 లక్షల రూపా యలకు ఒప్పందం కుదుర్చు కున్నారు. వాళ్ల తిరగడం కోసం ఒక కారుకు రూ.3 లక్షల రూపాయలు ఇవ్వడానికి ఒప్పుకున్నారు. పథకం ప్రకారం పల్లె మల్లేష్, పల్లె మురళి, సుంకర ప్రసాద్, మార్నేని రాజు, కర్ణోల్ల కృష్ణయ్య, గోవింద్, చెన్న రాయుడులు కలసి జూలై 7వ తేదీన సూదుల దేవేందర్ ను అతని ఇంట్లోనే హత్య చేశారు. అనంతరం పోలీసులు ఈ కేసును సీరియస్ గా తీసుకొని ముందుగా ముగ్గురు నిందితులు పల్లె మల్లేషం, చెన్న రాయుడు. గోవింద్ లను అరెస్టు చేశారు. ఆ తర్వాత ఏ-1 నిందితుడు పల్లె మురళిని అదుపులోకి తీసుకున్నారు. తాజాగా మరో నలుగురు నిందితులు సుంకర ప్రసాద్, మార్నేని రాజు, కర్ణోల్ల కృష్ణయ్య, పల్లె ముకేష్ లను రాయపర్తిలో అరెస్ట్ చేశారు. సుంకర ప్రసాద్ గ్యాంగ్ కు పల్లె మురళి ఇప్పటి వరకు రూ.14 లక్షల రూపాయలు చెల్లించినట్లు పోలీసులు తెలిపారు. సుంకర ప్రసాద్, మార్నేని రాజులపై గతంలో చాలా కేసులున్నాయి. సుంకర ప్రసాద్ పై 3 హత్య కేసులు, 10 నకిలీ నక్సలైట్ కేసులు, 2 కిడ్నాప్ కేసులు, 10 దొంగతనం కేసులు ఉండగా, మార్నేని రాజుపై 3 హత్య కేసులు, 70 దొంగతనం కేసులున్నాయని పోలీసు అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో సీఐ సూర్య ప్రకాష్, ఎస్ఐలు ప్రవీణ్, రాజు, శ్రవణ్ కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మంగళ్ పాడ్ విద్యార్థులకు కరాటే, కుంగ్‌పూలో, గ్రాండ్ ఛాంపియన్షిప్ కప్స్

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





హైదరాబాద్ లోని ఎల్బీనగర్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం జరిగిన 35వ జాతీయ స్థాయి కరాటే పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. షోటోఖాన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో జాతీయ స్థాయి కరాటే పోటీలు నిర్వహించినట్లు కరాటే మాస్టర్ ఖయ్యూం తెలిపారు. గ్రామ ప్రదాన కూడలిలో విద్యార్థినిలు కరాటే ను ప్రదర్శించారు. విద్యార్థులు బైక్ ర్యాలీగా గ్రామంలో తిరుగుతూ శిక్షణ సెంటర్ కు చేరుకున్నారు. శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మాస్టర్ ఖయ్యుం, పల్లవి గౌడ్ లకు మెమొంటోలు అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ...ఈపోటీలలో పలు రాష్ట్రాల నుంచి కరాటే విద్యార్థులు పాల్గొనగ తెలంగాణ రాష్ట్రంలోని నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం మంగల్ పాడ్ గ్రామం నుంచి 9మంది కరాటే విద్యార్థులు పాల్గొన్నారని అన్నారు. ఈ జాతీయ స్థాయి కరాటే పోటీలలో మంగల్ పాడ్ గ్రామానికి చెందిన కరాటే విద్యార్థులు తొమ్మిది మంది పాల్గొని మొదటి, రెండవ, మూడవ, నాలుగవ స్థానాలను దక్కించుకున్నారని అన్నారు. కరాటే నేర్చుకొని కేవలం రెండు నెలల్లోనే నేడు కరాటే విద్యార్థులు పథకాలను సాధించుకు రావడం గర్వకారణం అని అన్నారు. తమకు మరో రెండు మూడు నెలలు పిల్లలకు శిక్షణ ఇచ్చేందుకు అవకాశం ఇస్తే కరాటే నేర్చుకున్న అనంతరం అతర్జాతీయ స్థాయిలో పోటీలకు ఎలా రంగం సిద్ధం చేసుకోవాలో శిక్షణ ఇస్తామని అన్నారు. కరాటే పోటీలో పాల్గొన్న పిల్లల్లో 5బాలికలు ఉన్నారని వారు పోటీలో మొదటిస్థానం సంపాదించారాని పేర్కొన్నారు. తాను మంగల్ పాడ్ గ్రామానికి రావడానికి ముఖ్య కారణం కరాటే పల్లవి మరియు శ్రీనివాస్ గౌడ్ అని వారి సహకారంతో ఇదంతా సాధించగలిగామని అన్నారు. తమ కరాటే పల్లె గ్రామాలలో విస్తరించాలని అన్నారు. 2022 జాతీయ స్థాయి కరాటే పోటీలో పాల్గొని పల్లవి గోల్డ్ మెడల్ సాధించిందని తెలిపారు. నేడు ఆడపిల్లలు అనేక అఘాయిత్యాలకు గురవుతున్నందున ఆడపిల్లలు తనని తాను రక్షించెకోవడమే కాకుండా ఇతర మహిళలను రక్షించుకునే ధైర్యం, సాహసం ఉంటుందని అయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు కరాటే నేర్చుకొని ఆత్మరక్షణకు దోహద పడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కుంట శ్రీనివాస్, మధుకర్ గౌడ్, బుడ్డరవి గౌడ్, నార్ల గోవర్ధన్, రంజిత్ గౌడ్, నవీన్ గాండ్ల, చిక్కగౌడ్, బుడ్డయ్య, గణేష్, కుమ్మరి రవి, తదితరులు పాల్గొన్నారు.

# 'టచ్ చేసి చూడు...'



(మొదటి పేజీ తరువాయి)..

రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేశాక ఏ రోజు తొలగిస్తారో చెబితే తాము కూడా వస్తామని సిఎం రేవంత్ అన్నారు. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ముట్టుకోకముందే ఏమవుతుందో చూపిస్తామని ఆయన హెచ్చరించారు. బిఆర్ఎస్ నాయకులు విచక్షణ కోల్పోయి అర్థం పర్థం లేని మాటలు మాట్లాడితే తెలంగాణ సమాజం సామాజిక బహిష్కరణ చేస్తుందని హెచ్చరించారు. రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణత్యాగం చేశారని ఆయన కొనియాడారు. రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని మంగళవారం ప్రారంభించాలని ముందుగా నిర్ణయం తీసుకున్నామని, కానీ, ఇంకా కొన్ని పనులు మిగిలి ఉండటం మూలంగా దానిని వాయిదా వేసుకున్నామని ఆయన తెలిపారు. రాజీవ్ గాంధీ విగ్రహం అమరవీరుల జ్యోతి పక్కన ఉండటం సముచితం అని ఆయన అన్నారు. ఆయన విగ్రహం యువతకు స్ఫూర్తిగా నిలుస్తుందని సిఎం రేవంత్ వెల్లడించారు. అధికారం కోల్పోయేసరికి బిఆర్ఎస్ నేతలు విచక్షణ మరిచి మాట్లాడుతున్నారని సిఎం రేవంత్ మండిపడ్డారు.

### దేశానికి టెక్నాలజీని పరిచయం చేసిన ఘనత రాజీవ్ గాంధీ

దేశానికి టెక్నాలజీని పరిచయం చేసిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సమూల మార్పులు, విప్లవాత్మక చైతన్యానికి రాజీవ్ గాంధీ నాంది పలికారని సిఎం రేవంత్ కొనియాడారు. కంప్యూటర్ విప్లవంతోనే కోట్లాది మందికి ఉద్యోగాలు వస్తాయని ఆనాడే రాజీవ్ చెప్పారని, టెలికాం రంగాన్ని ఈ దేశానికి పరిచయం చేసిన మహోన్నత వ్యక్తి రాజీవ్ గాంధీ అని సిఎం రేవంత్ కొనియాడారు. పంచాయతీరాజ్ వ్యవస్థలను బలోపేతం చేసింది, స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించింది కూడా రాజీవ్‌గాంధీ అని సిఎం రేవంత్ గుర్తు చేశారు. దేశ సమగ్రతను కాపాడేందుకు రాజీవ్ గాంధీ ప్రాణత్యాగం చేశారని, దేశ యువతకు ఆయన స్ఫూర్తినిచ్చారన్నారు. సోనియా పట్టుదల వల్లే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని, దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన కుటుంబాన్ని అవమానిస్తున్నారని సిఎం రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

### సచివాలయం ముందు దొంగలకు, తాగుబోతులకు స్థానం లేదు

సచివాలయం ముందు దొంగలకు, తాగుబోతులకు స్థానం లేదని సిఎం రేవంత్ అన్నారు. రాబోయే కొద్ది రోజుల్లో సచివాలయం ఎదురుగా పండుగ వాతావరణంలో రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని ఆయన తెలిపారు. సౌత్‌కొరియాలోని ఓ యూనివర్శిటీలో 16 మందికి ఒలంపిక్స్ పతకాలు వచ్చాయని, అందుకే తెలంగాణలోనూ యంగ్ ఇండియా స్పోర్ట్ యూనివర్శిటీని ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. ఒలంపిక్స్ లక్ష్యంగా మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తామని ఆయన తెలిపారు. యంగ్‌ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ ఏర్పాటు చేయబోతున్నట్టు ఆయన పేర్కొన్నారు.

## జిహెచ్ఎంసి కమిషనర్‌గా ఆమ్రపాలి

### ఆరుగురు ఐఎఎస్ అధికారుల బదిలీ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



తెలంగాణలో పలువురు ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఆమ్రపాలి కాటా, హెచ్ఎండీఏ జాయింట్ కమిషనర్‌గా కోట శ్రీవాత్స, మూసీ రివర్ డెవలప్ మెంట్ ఎండీగా దాన కిషోర్, హెచ్ఎండబ్లుఎస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా మయాంక్ మిట్టల్, హెచ్ఎండిఏ మేనేజింగ్ డైరెక్టర్‌గా సర్ఫరాజ్ అహ్మద్, కరీంనగర్ మున్సిపల్ కమిషనర్‌గా చాహత్ బాజ్ పాయ్‌ను ప్రభుత్వం నియమించింది. చాహత్ బాజ్ పాయ్ ఐటీడీఏ పీవోగా, అసిఫాబాద్ జెడిగా కూడా విధులు నిర్వహించారు.

### జిహెచ్ఎంసి కమిషనర్‌గా ఆమ్రపాలి

ఐఏఎస్ ఆమ్రపాలికి ఉన్న అదనపు పోస్టులను తొలగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. హెచ్ఎండిఏ జాయింట్ కమిషనర్ , మూసీ రివర్ బోర్డ్‌కు ఎండీ, గ్రోత్ కారిడార్‌కు ఎండీగా ఉన్న పోస్టులను తొలగిస్తూ జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఆమ్రపాలికి పూర్తి స్థాయి బాధ్యతలను రేవంత్ సర్కార్ అప్పగించింది. ఇక మీదట జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఆమ్రపాలి పూర్తిస్థాయిలో పనిచేయనున్నారు. కమిషనర్‌గా ఆమ్రపాలి సిటీలోని పలు ప్రాంతాల్లో తనిఖీలు చేస్తూ అధికారులను పరుగులు పెట్టిస్తున్న సంగతి తెలిసిందే. కేంద్రం పరిధిలో పని చేస్తున్న అమ్రపాలి ఇటీవల రాష్ట్ర సర్వీసులకు వచ్చిన విషయం విదితమే.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066